జిమ్మార్కైము

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామనాయుడు

అడ్రసు మార్పు

మా పాపు వున్న ప్రస్తుతము అడ్రసు నుండి ఎదురుగా నున్న శ్రీ వెంకటరమణ విలాస్ భోజన హోటల్ ప్రక్కకు డోర్ నెం 16/1295/3 కు మార్చబడినది. అందరూ గమనించ ప్రార్థన

వివేకా మెడికల్స్

పొగతోట సెంటర్, బ్రుంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 27691

మరో వారంలోగా మంత్రివర్గవిస్తరణ

రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ దగ్గర పడింది. ఇంకొక వారం పది రోజులలో. ఇంకా చెప్పాలంటే అంతకు ముందుగానే అ మువ్వుట కాస్తా జరిపించేయాలని ముఖ్యమంత్రి తలపోస్తున్నారు. రాష్ట్రపతి ఎన్నిక ముగిసింది కాబట్టి ఇక ఈ కార్యక్రమానికి అడ్డంకులన్నీ తొలగినట్లే లెక్క. ఉపరాష్ట్రపతి ఎన్నిక వున్నప్పటికీ అది పెద్ద ఆటంకం కాలేదు. నూతన రాష్ట్రపతిని అభినందించడానికి ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి శ్రీజనార్దనరెడ్డి తిరిగి రాగానే ముహూర్త నిర్ణయం జరుగుతుంది. గవర్నర్ కూడా ఈ పనిపైనే ఢిల్లీ వెళ్తారు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత ప్రమాణ స్వీకారం వుంటుంది. ఇప్పటి ఢిల్లీ పర్యటనలోనే ప్రధాని నుంచి ముఖ్యమంత్రికి గ్రీన్ సిగ్నల్ లభించగలదని అంచనా.

కేవలం ఆదనపు మంత్రుల చేర్పు అయితే ప్రధాని నుంచి పర్మిషన్ అవసరం లేదు. కాని ఉన్నమంత్రుల మార్పు తలపెతున్నారు కాబట్టి, ప్రధానికి ముందుగా ఒక మాట చెప్పడం ధర్మమని జనార్దనరెడ్డి భావిస్తున్నారు. గత ఒకటిన్నర సంవత్సర కాలంలో

రాజధానిలేఖ

ముఖ్యమంత్రి ఎప్పుడూ తన చెనుక గోతులు త్రవ్వుతున్న మంత్రులను, తనను లక్ష్య పెట్టని వారిని తప్పించాలని తలపెట్టలేదు. అందరితో సర్దుక పోయే ధోరణిలోనే వ్యవహరించారు. అందువల్లే చిత్తరంజన్ దాస్ వంటి మంత్రులూ రాజీనామాలు గోకి, బెదరించ జూసినా, సీరియస్‌గా తీసుకోలేదు. ఇప్పటికి ఏ అరడజను మంది మంత్రులలో రాజీనామాల ప్రహసనం నడిపి వుంటారు. చెన్నారెడ్డి కాలంనాటి దుష్టచతుష్టయం సంగతి చెప్పని అవసరం లేదు. మొదట మొదట వారు శత్రువులుగానే వ్యవహరించారు. ఎవరెట్లా ప్రవర్తించినా తాను మాత్రం మారులేని నైజంతో ఈ ఏడాదిన్నర కాలం గడిపేశారు ముఖ్యమంత్రి. అయితే సంగీతం వెంకటరెడ్డి, రవీంద్రరెడ్డి తదితర బహిరంగ అసమ్మతీయులను తప్పించమనే ఒత్తిడి ఆయనపై విపరీతంగా వస్తున్నది. ఆ విషయమే ప్రధానితో చర్చించాలని భావిస్తున్నారు.

కొత్తగా కాబోయే మంత్రులలో స్వర్గీయ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి సతీమణి, మాజీ కేంద్రమంత్రి శ్రీశివశంకర్ కుమారుడు సుధీర్ కుమార్ వుంటారని అంచనా. సంగీతం వెంకటరెడ్డి, కె.ఇ.

కొరవ 8 పేజీలో

శర్మ దిగ్విజయం



భారత రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ శంకరదయాళ్ శర్మ 3 లక్షలా 31 వేల విలువైన ఓట్లతో దిగ్విజయం సాధించారు. అనుకున్న దానికంటే అఖండ విజయమిది. రాజ్యాంగ న్యాయ శాస్త్రంలో పి హెచ్‌డి పట్టా; హిందీ, సంస్కృతం, ఇంగ్లీష, న్యాయశాస్త్రాలలో ఎంఎ డిగ్రీలు తీసుకున్న అసాధారణ మేధావి; అపార రాజకీయానుభవం, మచ్చలేని ప్రజాజీవితం కలిగిన అఖండ ప్రజ్ఞాశీలి; ఆదర్శనాయకమ్మన్యుడు శ్రీ శర్మ. ఆయన ఎంపికతో రాష్ట్రపతి పదవికే ఒక వెలుగు వచ్చింది;

We Wish the Best

For him.... and the Farmers too...



A Farmer himself....
heading a farmer's institution
is a rare achievement
We wish all the best for
Sri PELLAKUR RAMACHANDRA REDDY
on the ocassion of assuming office as
Chairman, **IFFCO**, New Delhi

Nelchem Corporation

Hyderabad

B. Venkatram Reddy **N. Kosal Ram**
C. Syamkumar Reddy **V. Ajay**

చదువుల కారాఖానాలలో ర్యాంకులఆణిముత్యం!

ఈ ఏడాది ఇంజనీరింగ్ ఎంట్రన్స్ పరీక్షలలో నెల్లూరు నారాయణ కోచింగ్ సెంటర్ విద్యార్థికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. ఎమ్సెట్ లో అప్పుడున్న కాంపిటీషన్‌లో ఈ ర్యాంకు సాధించడమంటే సాధారణ విషయం కాదు. ఎంతో ప్రతిభావంతుడైన విద్యార్థిని తప్ప ఆ విజయం వరించదు. ఎంత ప్రతిభ కల్గిన విద్యార్థి అయినా, పరీక్షల విధానాని కమగుణంగా శిక్షణ పొందితే తప్ప అంత ఘనతను పొందలేడు. వజ్రానికి సాన పెడితేనే ఈ శిక్షణ. అందువల్లే ఎంట్రన్స్‌కు కోచింగ్ ఇచ్చే సంస్థలన్నీ చదువుల కార్ఖానాలుగా తయారైనాయి. వాటిలో తాను ఆణిముత్యం వంటిదాన్నని నిరూపించుకున్నవారి నారాయణ కోచింగ్ సెంటర్. కోహినూర్ వజ్రాలకు మెరుగు పెట్టి, మెరుగులు సృష్టించడమే కాదు, మామూలు రాళ్లనూ తన నైపుణ్యంతో వజ్రాలుగా మల్చే చదువుల పరిశ్రమ ఈ సంస్థ. తనకు తానుగా వజ్రం వంటి విద్యావంతుడు, అసాధారణ ప్రతిభ కల్గిన వాడు కావడం వల్లనే నారాయణ ఈ విజయాలు సాధించి చూపగల్గుతున్నారు.

ఎవరీ నారాయణ? పది పన్నెండేళ్ల క్రితం వరకు పుస్తకాలు చేతపట్టుకొని, బుద్ధిగా క్లాసులకు అటెండ్ అవుతుండిన విద్యార్థే అతడు. అతను ఎమ్మస్సీ వల్లా తీసుకున్నది 1979 లోని. దీనిలో, పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో కూడా నారాయణ మెరిట్ స్టూడెంట్. సాధారణ మెరిట్ కాదు; తెలుగు పరీక్షలలోనూ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం ప్రథమురాలుగా, గోల్డ్‌మెడల్లు పొందిన ప్రతిభా వంతుడు. వ్యవహారంగా అంతటి ప్రతిభ అంతర్లీనమై వుంది కాబట్టే,

నారాయణ కోచింగ్ సెంటర్

ఇన్నివేల మంది ప్రతిభా వంతులను తన చేతిమీదుగా ప్రకాశింప జేస్తున్నారు.

ఏఆర్ కాలేజి లెక్చరర్‌గా వుంటూ ఇంట్లో ట్యూషన్లు చెప్పుకుంటూ కాలక్షేపం



చేస్తుండిన నారాయణ, 1985లో అధికారికంగా కోచింగ్ సెంటర్ ప్రారంభించారు. అప్పటది బాడుగింట్లో కొద్దిమంది విద్యార్థులతో ప్రారంభమైన చిరు సంస్థ; ఇప్పుడు 30, 40 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో, వేలాది మంది విద్యార్థులతో, విశ్వవిద్యాలయాన్ని తలపించే చెప్పున్న భారీ విద్యాలయం; సరస్వతీ పాపింగ్ కాంప్లెక్సు; చదువుల సూపర్ మార్కెట్. అక్కడ ఎరకని చదువు లేదు. అరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు; ఇంజనీరింగ్, మెడికల్ ఎంట్రన్స్‌ల నుంచి ఐఐటి ప్రవేశ పరీక్షల వరకు ప్రతిదీ లభ్యమే.

వ్యాపారం ప్రధానోద్దేశ్యమైనా, నారాయణ దృష్టిలో అదే పరమార్థం కాదు. అందువల్లే అత్యంత ఖరీదైన ఫైవ్‌స్టార్ స్థాయి కోచింగ్ సెంటర్‌లలో ఒకటైనప్పటికీ, నారాయణ దగ్గర మధ్యతరగతి పిల్లలూ చదువు కొనగల్లుతున్నారు. తన దగ్గరున్న ప్రతి విద్యార్థీ, తన దగ్గర చదువుకొన్నఫలితం పొందాలని నారాయణ ఆకాంక్ష. అందువల్లే సాధారణంగా ఇంజనీరింగ్ పరీక్షలలో అంతంత మంది ఉత్తీర్ణులౌతుంటారక్కడ. ఇప్పటి వరకు ఈ కోచింగ్ సెంటర్ ద్వారా దాదాపు 5వేల మంది ఇంజనీరింగ్ సీట్లు పొంది వుంటారని అంచనా. ఇదేమీ తక్కువ విజయం కాదు. ప్రతి యేటా ప్రథమ ర్యాంకుల జాబితాలో నారాయణ పేరు వినుడుతూనే వుంటుంది. 1988లో మెడికల్ 13వ ర్యాంకు, ఇంజనీరింగ్‌లో 31ర్యాంకు వచ్చాయి; 1990లో మొదటి దానిలో 16,రెండవ దానిలో 12వ ర్యాంకులొచ్చాయి. 1991లో ఇంజనీరింగ్‌లో 10 ర్యాంకు లభించింది.

కొరవ 8 పేజీలో

పిన్నాకిని తీరం

ద్విశతాబ్ది వుత్సవం

నెల్లూరు జిల్లా ద్విశతాబ్ది మహోత్సవాన్ని జరపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రభుత్వమే ఆర్భాటం చేస్తున్నది; ఒక కమిటీ కూడా ఏర్పడినట్లు వార్త వచ్చింది; కమిటీ సభ్యులెవరెవరో పూర్తిగా తెలియదుగాని, నెల్లూరు జిల్లా చరిత్ర, నెల్లూరు చరిత్ర క్షుణ్ణంగా పరిశోధించి, అనేక వ్యాసాలు వ్రాసిన చరిత్ర కారులు, డాక్టర్ సి.వి. రాము చంద్రరావు వంటి వారు కమిటీలో వుండడం అవసరం.

నెల్లూరు జిల్లా పుట్టి రెండు పందల సంవత్సరాలైనా? అంతకుముందు లేదా? ద్విశతాబ్ది అనేది బ్రిటిష్ వారి పరిపాలన నుండి నేటి వరకే గాని, అంతకు ముందు జిల్లా లేకుండా పోలేదు. అరవ శతాబ్దం నుండి పల్లవులు, చోళులు, తెలుగు చోళులు, విజయనగర రాజు, గోల్కొండ నవాబులు, మొగలులు, ఆర్కాటు నవాబులు ..... ఈ విధంగా ఎన్నో రాజవంశాలు నెల్లూరు జిల్లా మీద ఆధిపత్యం వహించాయి. అందులో విజయనగర రాజులు మూడు శతాబ్దాలపాటు నెల్లూరు ప్రభువులుగా పరిపాలించారు. వుత్సవాలకు ఎక్కువ కాలం జరిగిన పరిపాలన తీసుకోదల్చితేమూడు వందల ఎళ్లు పాలించిన విజయనగర పాలనను తీసుకోవాలి; నూట యాభై ఎళ్లు పాలించిన బ్రిటిష్ కాలాన్ని పరిగణనకు తీసుకొని, స్వాతంత్ర్యానంతర కాలంతో కలుపుకొని ద్విశతాబ్ది వుత్సవాన్ని జరుపుకోవడం లోని ఔచిత్యం ఏమిటి అనేది ధర్మసందేహం. అయితే విజయనగర సామ్రాజ్యాధిపతులు ఉదయగిరి రాజధానిని చేసుకొని జిల్లాను పరిపాలించారు గాని, నెల్లూరు కేంద్రంగా కాదు. ఉదయగిరి, నెల్లూరు జిల్లాలోనిదే కదా; ద్విశతాబ్ది వుత్సవ ఆలోచన మెదిలింది ఉదయగిరి మంత్రి శ్రీ కానకిరాం బుర్రలోనే గదా! అటువంటప్పుడు జిల్లా కేంద్రం ఉదయగిరి అయితేనేమి, నెల్లూరు అయితేనేమి అనవచ్చు. నిజమే!

మరొకటి – నెల్లూరు మీద అధిపత్యం వహించిన నెల్లూరీయులు రెండవ మనుమసిద్ధి. ఆయన వద్ద మంత్రిగా, సైన్యాధిపతిగా వున్నవాడే కవిత్వానికి, పరాక్రమానికి పేరుగాంచిన అన్నదమ్ములు కవి తిక్కన – భద్ధ తిక్కన. మనుమసిద్ధి నెల్లూరీయుడే గాని స్వతంత్ర రాజు కాదు; సామంతుడు. మనుమసిద్ధే కాదు నెల్లూరును పరిపాలించిన వారందరూ సామంతులేనని చరిత్ర కారులంటారు; ఒక్క నెల్లూరు జిల్లాయే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా వున్న ప్రాంతాన్నంతటినీ తమ గుప్పిటిలో పెట్టుకున్నవారు గోల్కొండ నవాబులొక్కరే. అందువల్ల జిల్లా పుట్టుకకు సంబంధించి ఎవరి కాలాన్ని ఏ సంవత్సరాన్ని ఎన్నుకోవాలి? ఈ ధర్మమీమాంసలో పడి కాలాలు జిల్లా ద్విశతాబ్ది వుత్సవ నిర్వాహకులు చిట్టచివరి బ్రిటిష్ పరిపాలనను ఎన్నుకున్నట్లున్నారు. ద్విశతాబ్ది, చతుర్థ శతాబ్దో, ఏదైతే నేమి జిల్లా ప్రాధాన్యతమ.

కొరవ 10 పేజీలో



మా ఇంటి దివ్యజ్యోతి -మా ఆత్మ బంధువు
పేద ప్రజల జీవనజ్యోతి
ఈనాటి మా అభివృద్ధికి కారకుడు

కె.వి.ఆర్

కలవకూరు వెంకటరెడ్డిగారి

పదిహేడవ వర్ధంతి(20-7-92తేది)
సందర్భంగా వారి పవిత్రాత్మకు
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కె.వి.ఆర్. బ్రదర్స్ అండ్ సన్స్.

జమీన్‌రైతు

అయోధ్య అఘాయిత్యం

అయోధ్య నిప్పును మళ్లీ రాజేస్తున్నది బిజెపి. ఏమి రాజకీయం మనసులో వుండే గాని, ఏడాదిపాటు ఏమరుపాటుగా వున్నట్లు నటించి, ఇప్పుడు తమ నిజస్వరూపాన్ని బయట పెడుతున్నారు.

రామజన్మ భూమికి సంబంధించిన సమస్త అంశాలూ అలహాబాదు హైకోర్టు, సుప్రీంకోర్టులలో పెండింగ్‌లో వున్నాయి. వివాదాస్పదస్థలంలో ఎటువంటి నిర్మాణమూ చేపట్టడానికి లేదని, ధిక్కరించి కడితే కూలగొట్టించ వలసి వస్తుందని సుప్రీంకోర్టు తీవ్రంగా హెచ్చరించి వుంది. కాని ఉత్తర ప్రదేశ్ బిజెపి ప్రభుత్వం ఆ తీర్పులను తృణీకరించి, బాబ్రీ మసీదు సమీపంలో యుద్ధ ప్రాతిపదిక మీద దేవాలయ నిర్మాణం పనులు ప్రారంభించింది. విశ్వహిందూ పరిషత్ నేతృత్వంలో వందలాది మంది కరసేవకులు అక్కడ గుమికూడి వున్నారు. బుల్ డోజర్లు పెట్టి నేల చదును చేసి, అడ్డువచ్చిన చిన్న చిన్న, గుడిగోపురాలను కట్టడాలను కూలద్రోయించారు. శాశ్వత ప్రాతిపదిక పైన సింహద్వారం, వేదిక వంటి మొదలు పెట్టారు. రామాలయ నిర్మాణానికవసరమైన ప్రాథమిక కట్టడాలివి.

ఈ కార్యకలాపాలపై పార్లమెంట్‌లో పెద్దయెత్తున ఆందోళన వ్యక్తమైంది. ఆ వత్తిడి తట్టుకోలేక కేంద్ర హోంమంత్రి శ్రీ ఎస్.బి.చవాన్ స్వయంగా అయోధ్య సందర్శించారు; పనులు చూశారు. అవి కోర్టు తీర్పులకు విరుద్ధంగా వున్నాయని చెప్పడానికి ఆయనకు ధైర్యం చాలలేదు. తమ ప్రభుత్వ మనుగడకు బిజెపితో వున్న అవశ్యకత ఈ తటపటాయింపుకు కారణమేమో! బిజెపియేతర ప్రతిపక్షాలు గట్టిగా ఆందోళన చేయడంతో, విధిలేక తాను చూసిన వాస్తవాలు వెల్లడించారు. అక్కడ జరుగుతున్నది రామాలయ నిర్మాణమేనని, అది కోర్టుతీర్పుకు విరుద్ధమని ప్రకటించారు. కాని, వాటిపై ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం మీద చర్య తీసుకోవడానికి కాని; నిర్మాణం పనులను ఆపడానికి కాని తన అశక్తతను వెల్లడి చేశారు హోం మంత్రి. అయోధ్యతో ముడిపడివున్న రాజకీయాలు ఎంత బలీయమైనవో దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు. అయితే కేంద్రం చేయలేని పనిని హై కోర్టు చేసింది. తక్షణం, రామాలయం ప్రదేశంలో అన్ని కార్యక్రమాలనూ నిలపవలసిందిగా ఆదేశిస్తూ స్టే జారీ చేసింది. ఈ ఉత్తర్వునైనా కళ్యాణసింగ్ ప్రభుత్వం శిరసావహిస్తుందో లేక తక్కిన అన్ని తీర్పుల వలె దీనిని ప్రక్కన పెట్టి తనమానాన తాను వ్యవహరిస్తుందో చూడాలి! విచిత్రము, విస్మయకరమైన విషయమేమిటంటే, ఇన్ని వివాదాలు తలెత్తుతున్నా వాటిపై దేశంలో ఎక్కడా ఎటువంటి ప్రతి స్పందనా కానరావడం లేదు; అల్లర్లు, అరాచకాలు తలెత్తలేదు. రాజకీయ వాదులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న అఘాయిత్యాలకు ప్రతిస్పందన చూపడం అనవసరమన్న ధోరణిలో, ప్రశాంత చిత్తంతో, జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తున్న దేశ ప్రజానీకాన్ని, ముఖ్యంగా ముస్లిం సోదరులను అభినందించాలి.

అయితే ఏడాదికొక సారి అయోధ్య పేరుతో మతోద్రేకాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను చూస్తూ ఊరుకోవలసిందేనా? ఆ స్థలం రామాలయానిదా, మసీదుదా అన్న వివాదం- చెట్టుముందా, విత్తుముందా అన్నట్లు నానుతూనే వుంది. దాన్ని తేల్చిచెప్పగలిగిన వారు ఎవరూ లేరు. అటువంటప్పుడు దేశంలో కెల్లా అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు తీర్పు ఒక్కటే ఈ సమస్యకు కొంతలో కొంత మార్గాంతరం కాగలదు. ఆ తీర్పు వెలువడేంత వరకు ఓపిక పట్టడం అందరి విధి. ఒక వేళ అక్కడ రామాలయం వుండిన మాట నిజమే అయితే సుప్రీంకోర్టు ఆ మాట ధృవ పరచేవరకు ఎదురు చూడడం బిజెపి ధర్మం కాదా? 400 సంవత్సరాలు రాముడి జన్మస్థలంలో మసీదు వున్నప్పుడు, ఇంకొక నాలుగు నెల నాలుగు సంవత్సరాలో యథాస్థితి కొనసాగితే జరిగే నష్టం ఏముంది? దాని వల్ల దేముడికి అపచారం జరుగుతుందా?, హిందువుల విశ్వాసాలు దెబ్బ తింటాయా? అయోధ్యలో రామాలయం వుంటేనే రాముడిని హిందువులు పూజించగల్గుతారా? దేముడిగా పరిగణిస్తారా? అక్కడ ఆలయం లేనందువల్ల ఆ అవతార పురుషుడికి దేశంలో ప్రజల నుంచి సరైన భక్తి తత్పరతలు వ్యక్తం కావా? ఎంతో సున్నితమైన ఈ సమస్యను ఉద్రేక పూరిత వాతావరణంలో, రెచ్చకొట్టే ధోరణిలో పరిష్కరించు కోవాలని బిజెపి ఎందుకు ప్రయత్నిస్తున్నది?

ఏది ఏమైనా కళ్యాణ సింగ్ చేస్తున్న ప్రయత్నాలు దేశ కళ్యాణాన్ని కోరినవికావు. దానివల్ల తాత్కాలికంగా బిజెపి రాజకీయ లబ్ధిపొంద గలుగుతుందేమో కాని, దాని దుష్ప్రభావాలు దేశం యావత్తునూ సంక్షుభితం చేస్తాయి. ప్రభుత్వ మనుగడ ప్రమాదంలో పడినా సరే, కేంద్ర ప్రభుత్వం చతుర్విధోపాయాలతో ఈ అఘాయిత్యాలను ఆపడం అవసరం. రాముడి పేరుతో అధికారంలోకి వచ్చి, రామాలయానికి ఏమీ చేయలేదనే నిందను తప్పించు కోవడానికో; లేక రామాలయం పేరుతో మరొక సారి ఉద్రేకాలు రెచ్చగొట్టి, కేంద్ర ప్రభుత్వాన్ని కూలద్రోసి, తాము అధికారం చేపట్టడానికి సానుకూల పరిస్థితులు ఏర్పడి వున్నాయన్న ఉద్దేశ్యంతోనో బిజెపి ఒక పథకం ప్రకారం ఈ నిర్మాణపు పనులు చేపట్టినట్లుంది. అటువంటి వినాశకర పథకాల పట్ల ప్రజలు, కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తులై వుండాలి.

జమీన్‌రైతు

8 ఏప్రిలు ఆగా

17-7-42.

డిటిన్యూడే సభలు

నెల్లూరులో 12తేది ఒకుగంటి వెం.సుబ్బయ్య అధ్యక్షత క్రిందను, ఆత్మకూరులో రామచంద్రారెడ్డి గారి అధ్యక్షత క్రిందను, వెన్నూరులో చిట్టిశెట్టి శేషయ్య అధ్యక్షత క్రిందను, నాయుడు - పేటలో రా.వెం. క్రిందను సభలు జరిపి డిటిన్యూలను యే షరత్తులేకుండా వదలవలెనని తీర్మానించిరి.

టవ్ను

12తేది పాత విద్యార్థుల సభలో వాది మాట్లాడారు. ప్రతివాది రాలేదు.

* * *

ఆయుర్వేదుల సభ రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ చర్యను ఆక్షేపించారు.

* * *

జైలు గుమ్మంనుండి వచ్చిన శంకరయ్య సన్మాన సభ 14తేది జరిగింది.

* * *

వి.యస్. దత్తుగారి ... "విద్య" అని పత్రిక ప్రారంభించింది.

పల్లెలు
కోవూరు

ఈ 20వ శతాబ్దంలో గూడా వెట్టిబండ్ల ఊడిగం పద్ధతి బతికిబట్టలై అమల్లో ఉందంటే, నాగరిక పంతులమని విర్రవీగే ఇంటర్ నేషనల్ యశోవ్యాప్తి బొందిన కోవూరు రైతాంగం విరవాలనో, నవ్వాలనో తెలియకుంది.

ఇదివరకు దావిది మరా మత్తులకని బీదాబిక్కి దగ్గర రూపాయి కర్ణానావంతు వసూలు చేసిన డబ్బు

50 ఏళ్ళ క్రితం
ఈ వారం

సంగతి ఆనాడే ఏమయ్యేదని బోర్డ్ చెయ్యేసి నిలబెట్టి అడిగే దిక్కుంటే, ఈనాడు వెట్టికి బండ్లు బంపమని అడగడానికి ఆ పెద్ద మనిషికి గుండెలుంటావా? చెప్పండి మరి!!

ఈ విషయం నేను వ్రాశానని తెలిస్తే నా వుసురు బోసుకుంటాడు నాయనో!

గప్‌చిప్

వెంకటగిరి

షేక్ జలీపా ... ఎస్.ఐ.గారు బాప్పగారలతో తన్నిన ... అన్నవిషయం విచారణ జరిగి వారం దినాలైనా సబ్‌ఇన్‌స్పెక్టరువారు ఇంకా స్టేటుమెంట్ యివ్వలేదేమని పౌరులనుకుంటున్నారు నిజమేనా?

10-7-42. వి.గు.

ఆత్మకూరు

తాలూకా ప్రాథమిక పాధ్యాయ సంఘ 3-వ వార్షికోత్సవం, 25-7-42 తేది ప్రెసిడెంటు కోదండరామిరెడ్డిగారి అధ్యక్షత క్రింద జరుగును. తహశీల్దారు విరాఘవులునాయుడుగారు విద్యా విషయక ప్రదర్శనం బహిరంగ పరుస్తారు. ఓయబ్బా! కావలసినంత కార్య క్రమముంది అనాడు-

ఒకరు.

నెల్లూరు బజారు ధరలు

మొలగొలుకులు పాతవి	రు90-0-0
కొత్తవి	93-0-0
కేసర్లు	72-0-0
ఈశ్వర్లు	70-0-0
సన్నవడ్లు	75-0-0
వాడ సంబాపులు	70-0-0
మొలగొలుకు బియ్యం పాతవి	రు1కి51/2 శేర్లు
కేసరి బియ్యం	రు1కి7శేర్లు

ఆర్టీసిని ప్రైవేటు పరం చేయడం మేలు కాదా?

చీటికి మాటికి ఆర్‌టిసి బస్ చార్జీలు పెంచుతూ, ప్రజల నెత్తిన మోయలేని భారం వేయడం ప్రభుత్వానికి అలవాటైపోయింది. ఎన్నిసార్లు, ఎంతెంత రేట్లు పెంచినా ఆర్‌టిసి ఏమైనా లాభాలు ఆర్జిస్తున్నదా? ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నదా? సమాజానికేవిధంగానైనా ఉపకరిస్తున్నదా? ప్రైవేటు ఆపరేటర్ల కంటే రెండు మూడు రెట్లుఅధికంగా చార్జీలు వసూలు చేస్తున్నా ఆర్‌టిసికి నష్టాలు తప్పడం లేదు. అవినీతి, అసమర్థత, అలక్ష్యాలతో అధ్వాన్నమై పోయి, ఎవరి అదుపుకూ వీలు కాని రీతిలో వుంది ఆర్‌టిసి సంస్థ.

బస్‌లను జాతీయం చేసింది- ప్రజలకు చవకగా, సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కల్పించడానికి; కాని ఆర్‌టిసి ప్రయాణం అలివి కాని ఖరీదై పోయినపుడు జాతీయం చాలిక ఉద్దేశ్యమే భంగమై పోలేదా? అంత ఖరీదు పెట్టి ప్రయాణం చేస్తున్నా ప్రజలు సుఖం అనుభవిస్తున్నారా? రేట్లు పెంచి, ప్రజలపై భారం పెంచినా సంస్థ నష్టాలు పూడక ప్రభుత్వ నిధులతో నడపడం దండగ కాదా? ప్రజల డబ్బును దుబారా చేసి ఆర్‌టిసిని నడపడమెందుకు? ప్రైవేటు వ్యక్తులకు, సంస్థలకు అప్పచెబితే అటు ప్రయాణీకులకు రేట్లు తగ్గుతాయి; ఇటు ప్రభుత్వానికి భారమూ తగ్గుతుంది కదా?

ఆర్‌టిసిని దశలవారీగా ప్రైవేటు పరం చేసి; ప్రతి బస్ నుంచి నిర్ణీత రుసుము వసూలు చేసి, వాటితో బస్టాండులు, ఇతర వసతులు నిర్వహించడం సముచితం.

కలిచేడు – ఎస్కె మహబూబ్‌బాషా

ద్విశతాబ్ది సభలకు తొందరెందుకు?

నెల్లూరు జిల్లా ద్విశతాబ్ది ఉత్సవాలు జరపాలని ప్రభుత్వం ఇంత అర్థంతరంగా, హడావుడిగా తలపెట్టడం ఆశ్చర్యం కల్గిస్తున్నది. 1790 లో

జనవాణి

మొదటి కలెక్టర్ నియామకం జరిగిందన్న ఒకే ఒక్క చారిత్రకాంశం ఆధారంగా ఈ నిర్ణయానికి వచ్చినట్లున్నారు.

వెయ్యి సంవత్సరాల పై బడిన చరిత్రలో నెల్లూరు ప్రస్తావన వుంది. శతాబ్దాల క్రితం రూపుదిద్దుకున్న ఒక ప్రాంత చరిత్రను, రెండు వందల సంవత్సరాలకు కుదించి చూపడం పొరపాటు.

పరిపాలనా వ్యవస్థ ప్రారంభం కావడమే, నెల్లూరు జిల్లా ఏర్పాటు అని తలిస్తే -అది1801 అవుతుంది తప్ప 1790 లేదా 1792 కాదు. 1792లో నెల్లూరు తిరిగి కర్నాటక నవాబు పరిపాలనలో కలిసి పోయినట్లు స్పష్టమైన చారిత్రక ఆధారం వున్నపుడు, దాన్ని కొలమానంగా తీసుకొని 200 సంవత్సరాల వయస్సు నిర్ణయించేయడమేమిటి?

ఉత్సవ నిర్వాహకులు పరిశీలించ వలసిన మరొక ముఖ్య అంశం- భారత పరిపాలకులనుంచి బ్రిటిష వ్యాపారులు నెల్లూరు జిల్లాను దౌర్జన్య పూరితంగా పెరుక్కొన్న సంఘటన సంబరంగా జరుపుకోవలసిన సందర్భం అవుతుందా? అది సిగ్గు పడాల్సిన విషయమే తప్ప, సంతోషించవలసిన చారిత్రక

కొరవ 10 పేజిలో

ONIDA

CTV - B&W TV - VCR - WASHING MACHINE

ఆథరైజ్డ్ డీలరు

శ్రీదేవీ ఏజన్సీస్

కార్పొరేషన్ బ్యాంకు ప్రక్కన, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 25994

ప్రభుత్వ ఉద్యోగులకు ఋణ సౌకర్యము కలదు



సాహిత్య సదస్సులో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారి నుండి గుర్రం వెంకట సుబ్రహ్మణ్యం గారి సంస్మరణ సన్మానాన్ని అందుకొంటున్న తిరుపతి సంస్కృత విద్యాపీఠం రీడరు శ్రీ వెంకట రామకృష్ణమా చార్యులు. కుడి వైపు చివర – సదస్సు స్థాపకుడు, పుష్పగిరి పౌరోహితుడు గోనుకొండ వెంకట సుబ్బయ్య

ముల్లోకాలూ పట్టని అమృత సరస్సు - వ్యాస సాహిత్యం

గోనుకొండ వెంకటసుబ్బయ్య గారి సాహితీ సదస్సుకు అప్పుడే పదేళ్ళు నిండాయి. మొన్న 8నుంచి 10తేది వరకు వార్షికంగా పదవ వార్షికోత్సవం జరిపించారు. 10తేది ముగింపు సభకు పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యానరసింహ భారతి స్వామిజీ విచ్చేశారు. ఆయనా

సింహపురి

సాహిత్యోపన్యాసం చేయడం విశేషం. సాహిత్య విలువలు క్షీణించి పోవడం పట్ల తన ఆవేదన వ్యక్తం చేశారాయన. డిగ్రీల సంపాదన కోసం చదివే చదువు వల్ల విద్యార్థులలో సాహిత్యం పట్ల నిజమైన ఆసక్తి, అనురక్తి లోపిస్తున్నాయన్నారాయన. క్షుద్ర సాహిత్య ధోరణులను పెచ్చరిల్ల జేస్తున్న వారపత్రికల సాహిత్యం వల్ల సమాజమే కలుషితమై పోతున్నదని, వీటి పట్ల అప్రమత్తులై వుండాలని హెచ్చరించారు.

శ్రీ కృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం తెలుగు శాఖ ప్రధానాచార్యుడు శ్రీ శలాక రఘునాథశర్మ ఈ సభలో వ్యాస వైశిష్ట్యంపై అద్భుత ప్రసంగం చేశారు. వ్యాస మహర్షి సృష్టించిన సాహిత్యం, స్వర్గ మర్త్య పాతాళాలూ పట్టనంతటి పెద్ద అమృత సరస్సు అని వర్ణించారాయన. అనంతరుచి తారతమ్యాలు, శక్తి తారతమ్యాలు కలిగిన మానవ కోటిలో ఎవరి స్థాయికి తగినట్లు వారు, ఎవరి అభిరుచికి తగినట్లు వారు వేద వ్యాసుని సాహిత్యంలో మంచి మంచి భావనలను, ధర్మసూక్ష్మాలను గ్రహించే వీలుందని అన్నారాయన. సభ చివర, శ్రీస్వామిజీ పండిత సత్కారం అందజేశారు. డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి,

కొరవ 11 పేజిలో

Our best compliments & good wishes to **Dr. K.S.Raju** *.M.D., Skin, VD Clinic pogothota, the Occasion of first anniversary of his*

chaithanya clinic.

Dr. M.S.Raju D.O. F.E.R.C
Eye Specialist
Kasthuridevi Nagar
Pogathota - Nellore.

Mr. M.S.Raju M.A., Litt.
Director
Correspondant
Simhapuri Public School
Nellore - 4.

నెల్లూరుకు రెండు శతాబ్దాలు నిండాయా? నెల్లూరు వయస్సు రెండు శతాబ్దాలేనా?

నెల్లూరు జిల్లా ద్విశతాబ్ది ఉత్సవాలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏ సంస్థకైనా, పట్టణానికైనా, జిల్లాకైనా, ప్రాంతానికైనా వంద లేదా రెండు వందల సంవత్సరాలు నిండడమంటే గొప్ప చారిత్రక సంఘటనే; సంబరంగా జరుపుకోవలసిన సందర్భమే! నూరేళ్ళు నిండిన సంస్థలు నెల్లూరులో రెండున్నాయి. ఒకటి వి.ఆర్.హైస్కూలు, రెండవది నెల్లూరు మునిసిపాలిటీ. ఎందువల్లనో ఆ రెండు యాజమాన్యాలకూ అది పెద్ద విషయంగా కన్పడలేదు. కనీసం చిన్నసభ పెట్టి అయినా స్మరించుకోవాలని అను కోలేదు వారు. చరిత్ర పట్ల, చరిత్ర ప్రాధాన్యత పట్ల కనీసపాటి స్పృహ లేని వ్యక్తుల చేతులలో ఆ సంస్థలుండడమే, అవి చేసుకొన్న దౌర్భాగ్యమేమో! ఈ పరిస్థితులలో నెల్లూరు జిల్లా ద్విశతాబ్ది ఉత్సవాలను ఘనంగా జరిపించాలని తల పెట్టడం అభినందించ దగిన విషయం; ఆహ్వానించ దగిన నిర్ణయం.

అయితే నెల్లూరు జిల్లాకు నిజంగా రెండు వందల సంవత్సరాలు నిండాయా? నెల్లూరు జిల్లా వయస్సు రెండు వందల సంవత్సరాలేనా? పరస్పర విరుద్ధమైన ఈ రెండు ప్రశ్నలూ వేయదగినవే, సమాధానం వెతక వలసినవే.

నెల్లూరు జిల్లా ఒక పరిపాలనా యూనిట్‌గా ఏర్పడి రెండు వందల సంవత్సరాలైంది కాబట్టి ఉత్సవాలు జరపాలన్నది ప్రభుత్వ నిర్ణయం. 1790లో ఈస్టిండియా కంపెని మొట్టమొదటి సారిగా నెల్లూరుకు కలెక్టర్‌ను నియమించింది. అతడి పేరు డైటన్ (Dighton). 1792 వరకు అతడే నెల్లూరు కలెక్టర్‌గా వ్యవహరించాడు. మొదటి కలెక్టర్ నియామకం ఆధారంగా, ద్విశతాబ్ది ఉత్సవానికి ముహూర్త నిర్ణయం జరిగింది. బహుశా ఈ ఉత్సవానికి ప్రేరణ కావడం గమనార్హం. అందులో ప్రచురితమైన కలెక్టర్ల జాబితా ఆధారంగానే ఆ నిర్ణయానికి వచ్చారు.

అయితే ఈ విషయంలో సరైన చారిత్రక అంశాల పరిశీలన, అధ్యయనం

సణుగుడు

డోలేంద్ర

జరగలేదేమో; ఏదోఒక ఉత్సవం జరపాలన్న ఉత్సాహంతో మాత్రమే దీనిని ఎంపిక చేసుకున్నారేమో నన్పిస్తుంది. 1790లో మొదటి కలెక్టర్ నియమితుడైన మాట వాస్తవమే కాని, అతడు ఇప్పటి కలెక్టర్ వలె పరిపాలనాధికారి కాదు. కేవలం ఈస్టిండియా కంపెనీకి, ఈ ప్రాంతంలోని జమీందార్లు, పాలెగాళ్ల నుంచి కప్పం వసూలు చేసి పెట్టే కలెక్షన్ ఏజంట్ మాత్రమే. జిల్లా ప్రజలతో, పరిపాలనతో అతడికి ప్రత్యక్ష సంబంధం లేదు; ప్రజలనుంచి శిస్తు లేదా పన్నుల వసూలు అతడి బాధ్యత కాదు. ఈ నియామకం కూడా కొన్ని విచిత్రమైన చారిత్రక పరిస్థితుల కారణంగా జరిగింది.

1790 ప్రాంతంలో నెల్లూరు జిల్లా కర్ణాటక నవాబు పరిపాలనలో వుండింది. కర్ణాటక నవాబు అంటే, ఇప్పటి కర్ణాటక కాదు. కృష్ణకు దక్షిణంగా వున్న ప్రాంతాన్ని ఆరోజుల్లో 'CARNATIC' (కర్ణాటిక్)అని పిలిచేవారు. కృష్ణానది దక్షిణ వద్దు సరిహద్దుగా, తంజావూరు వరకు వున్న ప్రాంతానికి ఆర్కాట్ నవాబు రాజుగా వుండే వాడు. అదీ అతడి స్వంత సామ్రాజ్యం కాదు. హైదరాబాదులోని అసఫ్ జాహీ వంశస్తుల గోల్కొండ సామ్రాజ్యంలో అంతర్భాగం; కర్ణాటక నవాబు కేవలం గోల్కొండకు సామంతు రాజు.

1789లో బెంగాల్ గవర్నర్‌గా వచ్చిన లార్డ్‌వెల్లస్లీ, టిప్పుసుల్తాన్ పై యుద్ధం ప్రకటించినప్పుడు, కర్ణాటక నవాబును లోబరుచుకొని నెల్లూరు, చిత్తూరు జిల్లాలను 'లీజుకు' తీసుకున్నాడు. అప్పుడు కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ రెండు జిల్లాలలోని జమీందార్లు, పాలెగాళ్లనుంచి కప్పాలు దండుకొనే హక్కు ఈస్టిండియా కంపెనీ పొందింది. ఆనాటి నెల్లూరు జిల్లా దరిదాపు గుంటూరు వరకు విస్తరించివుండేది. అందువల్లే తొలి కలెక్టర్‌తోపాటు, ఒంగోలులోనూ ఒక సబ్‌కలెక్టర్‌ను నియమించారు.

అయితే ఈ ఒప్పందం రెండేళ్లు కూడా నిలువ లేదు. 1792లో టిప్పుసుల్తాన్ ఓటమి, గోల్కొంత

కొరవ 10 పేజిలో

కోవూరు చక్కెర ఫ్యాక్టరీకి 70 లక్షల నికర లాభం!

కోవూరు చక్కెర ఫ్యాక్టరీ ఈ ఏడాది 70 లక్షల నికర లాభం ఆర్జించింది. రైతులకు టన్ను చెరకుకు 40 రూపాయలు అదనపు ఆదాయం లభిస్తున్నది. ఇవిరెండూ రైతులకు సంతోషం కల్గించే విషయాలే. 'చెరకు వేయకురా చెడేవు' అనే నానుడిని అక్షర సత్యం చేసి, దాదాపు పదేళ్లపాటు రైతులను ఏడ్పించుక తిన్న ఫ్యాక్టరీ లాభాల బాటలో పయనించడం మొదలు పెట్టిందంటే సంతోషపడాల్సిన విషయమే కదా? ఉత్తరాదితోనో, మహారాష్ట్రతోనో పోలిస్తే చెరకు పై రైతుకు లభించే రేటుకు, ఇక్కడకు పోలికే లేకున్నా – ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటె 46 రూపాయలు అదనంగా లభించడం గ్రుడ్డిలో మెల్లకింద ఆనందించాల్సిన విషయమే కదా?

15 తేది ఉదయం, ఛైర్మన్ శ్రీ సామంతు సుబ్బారెడ్డి పత్రికల వారిని పిలిచి ఈ సంగతులు చెప్పారు. ఈ సీజన్‌లో ఫ్యాక్టరీ రెండు లక్షలా 29 వేల టన్నుల చెరకు ఆడింది; ఫ్యాక్టరీ సామర్థ్యానికంటె ఇది అధికం (140 శాతం); రెండు లక్షలా 8 వేల క్వింటాళ్ల చక్కెర ఉత్పత్తి జరిగింది. రికవరీ శాతం 9.05; గత ఏడాది రికవరీ 8.08 శాతం మాత్రమే; పీక్ సీజన్‌లో రికవరీ 9.50 శాతం వుండిందట. ఆ సమయంలో చెరకు ఆడిన రైతులకు టన్నుకు 40 రూపాయలు అదనపు రేటు చెల్లించబడుతుంది.

ప్రస్తుతం ఫ్యాక్టరీలో లక్షా 5 వేల క్వింటాళ్ళ చక్కెర నిల్వవుంది. ఇప్పుడుండే రేట్ల ప్రకారం దీన్ని అమ్మితే 3 కోట్ల మిగులు లభిస్తుంది. పన్నులు,

టన్నుకు రు 46 లు అదనపు రేటు చెల్లింపు; పై ఏడాది కంతా ఫ్యాక్టరీ నష్టాలు పూడి పోతాయి !

వడ్డీ, తరుగుదల పోను నికర లాభం 70 లక్షలుంటుందని అంచనా.

రైతులకు ఫ్యాక్టరీ తరఫున రవాణా సబ్సిడీ క్రింద టన్నుకు రూ. 15 లు. మేనెల తర్వాత హార్వెస్ట్ చేసిన చెరకుకు రూ10 లు. చెరకు నరకడానికి ఎదురైన ఇబ్బందుల పరిహారం కోసం మరొక రు 10 లు ఇవ్వాలని నిర్ణయించారు. దీనికయ్యే వ్యయం 44 లక్షలు. ఇటువంటి సబ్సిడీలు, ప్రోత్సాహకాల వల్ల చెరకు సగటు ధర రు 361.80 పైసలౌతుంది; ప్రభుత్వం నిర్ణయించిన రేటు రూ. 315.80 పైసలు మాత్రమే. ఇదికాక, జూన్, జులై నెలలో చెరకు నాటిన రైతులకు ఎకరాకు వెయ్యి రూపాయల లెక్కన ప్రోత్సాహకం చెల్లిస్తారు. చెరకు తోలడానికని రోడ్డు రిపేరు చేసిన రైతులకు ఆరు లక్షలా 25 వేలు చెల్లిస్తారు.

ఫ్యాక్టరీ ఆవరణంలో ఎప్పటి నుంచో బీడుపడివుండిన 13 ఎకరాల భూమిని సాగులోకి తెచ్చి, నూతన చెరకు రకాలను పరీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందులో ఇప్పుడు అరవింద (81ఎ99) స్వర్ణరేఖ (83ఎ34) నవమల్లిక (85ఎ256) సి 84036, సి 90063 రకాలను సాగుచేస్తున్నారు. వీటిలో నెల్లూరు వాతావరణానికి అనుగుణమైనవి ఏవో పరిశీలించి, ఆ రకాల విత్తనాలను అభివృద్ధి చేసి రైతులకు సరఫరా చేస్తారు.

మన చెరకు ఫ్యాక్టరీ ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 1250 టన్నుల నుంచి గత సంవత్సరం 1500 టన్నులకు పెంచారు. ఇప్పుడు మరొక

కొరవ 11 పేజిలో

నెల్లూరు పుట్టుపూర్వోత్తరాలు

ద్విశతాబ్ది ఉత్సవ కమిటి

నెల్లూరు ద్విశతాబ్ది ఉత్సవ కమిటిని ప్రకటించారు. డాక్టర్ దివాకర్ గోపాలరెడ్డి కమిటి అధ్యక్షుడు; కలెక్టరు కన్వీనరు; శ్రీ నెల్లూరు శ్రీరామమూర్తి, డాక్టర్ మరువూరు కోదండరామిరెడ్డి, శ్రీ పత్రి సుబ్బారావు, శ్రీ చుంచి విశ్వేశ్వరం, శ్రీ ఎన్.ఎస్.కృష్ణమూర్తి, తదితరులు సభ్యులు. ఎమ్మెల్యేలు, ఎమ్పీలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్పీలు; జిల్లా, మునిసిపల్ మాజీ ఛైర్మన్లు ఇందులో ఎక్స్ అఫిషియో సభ్యులు. ఉత్సవాలు బహుశా సెప్టెంబరు నెలమధ్యలో జరుగవచ్చు. ఈ సందర్భంలో ఒక సావనీర్ విడుదల చేస్తారట; గత రెండు వందలేళ్లలో నెల్లూరు జిల్లా పరిణామక్రమంపై సెమినార్లు, సభలు జరుగుతాయట.

రొయ్యల హార్వెస్ట్ మంత్రుల రాక

పూరిపర్తిలో, కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలో నడిచే టూనాఫారం రొయ్యల కేంద్రంలో, హార్వెస్టింగ్ తిలకించడానికి పెద్ద ఎత్తున అధికార, అనధికార ప్రముఖులు నెల్లూరు విచ్చేస్తున్నారు. 19తేది ఉదయం ఈ హార్వెస్ట్ జరుగుతుంది. పూర్తిగా భారతీయ పద్ధతులలో ఆధునిక పెంపు ఇంటెన్సివ్ విధానంలో, హెక్టారుకు 4 టన్నుల దిగుబడి సాధించే ధోరణం ఇది. అందువల్లే దీని వల్ల అంత ఆసక్తి. ఆంధ్ర మహారాష్ట్ర చేపల మంత్రులు, రెండు రాష్ట్రాల కమిషనర్లు, కేంద్ర కామర్స్, రిలిటి కార్యదర్శులు హార్వెస్ట్ సందర్శనకోసం వస్తున్నారు. కేంద్రమంత్రి శ్రీ కుమార మంగళం, పదిమంది ఎమ్పీలు వస్తామని ఫ్యాక్స్ సందేశం పంపారట. కాని, పార్లమెంట్‌లో తీర్మానం వల్ల కాబోలు ఆఖరు నిమిషంలో రద్దు చేసుకున్నట్లున్నారు.

నెల్లూరు మంత్రి శ్రీ మాదల జానకిరాం కూడా వస్తున్నట్లు చెప్పారు; కాని ముఖ్యమంత్రి వెంట ఢిల్లీ వెళ్లనందువల్ల ఆయన కార్యక్రమమూ రద్దయింది.

ఆడపిల్లలు అదృశ్యం

నెల్లూరు మద్రాసు బస్టాండు దగ్గరలోని మ్యాలులో ఏరు, పదవ తరగతి చదువుతున్న ముగ్గురు ఆడపిల్లలు అదృశ్యమైనట్లు తెలిసింది. బి.జానకి (11), సుబ్రహ్మణ్యమ్మ(15), ప్రసన్నలక్ష్మి(15), అనే ఈ ముగ్గురు ఆడపిల్లలు 7తేది ఉదయం ఇంటినుంచి బయల్దేరారట; స్కూలుకూ పోలేదు, ఇంటికి తిరిగి రాలేదు. కారణం తెలియలేదు. 15 తేది తిరుపతి నుంచి వారి పేరుతో వారివారి తల్లిదండ్రులకు జాబులు వచ్చాయట. తాము క్షేమంగానే వున్నామని! తమను ఎవరో కొడుతున్నారని వ్రాశారట.

పెళ్ళకూరు ఛేర్మన్ అయ్యాడు!

'ఇఫ్కో' ఛైర్మన్‌గా శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి 16 తేది ఢిల్లీలో ఎన్నుకోబడినారు. ఆ సంస్థ పాలక వర్గ సభ్యుడుగా నియమింపబడిన్నాడే ఛైర్మన్ పదవి ఆయనదేనని నిర్ధారణైపోయింది.

రామచంద్రారెడ్డి గారు మాటింగుకుగా 15 తేది సాయంత్రం మద్రాసు నుండి బయలుదేరి వెళ్ళారు.

'ఇఫ్కో' అంటే భారత వ్యవసాయ దార్ల ఎరువుల సహకార సంస్థ (ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కోఆపరేటివ్ సొసైటి). దేశంలో వాలుగైదు భారీ ఎరువుల కర్మాగారాలకు సంబంధించిన పెద్ద సంస్థ ఇది. సహకార రంగంలోనిదైనా ప్రభుత్వ అదుపాజ్ఞలలో వుండేదని చెప్పాలి. లేకుంటే తనారు పెళ్ళకూరు ఛైర్మన్ పదవి అంత ముందుగా నిర్ణయమై వుండేది కాదు.

పెళ్ళకూరు రామచంద్రారెడ్డి సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర వున్నవారు. 1967 లో స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా ఆత్మకూరు నుండి; 1972, 1978 లలో కాంగ్రెస్ అభ్యర్థిగా కోవూరు నుండి శాసనసభ్యుడుగా ఎన్నికైనారు. కోవూరు స్థానాన్ని శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి (గద్దవలి తన్నుకొని పోయిన తర్వాత, ఆయన రాజకీయ 'నిరుద్యోగి' గానే వుంటున్నారు. రాష్ట్రస్థాయిలో ఆయన అలంకరించిన పెద్ద పదవి అంజయ్య ముఖ్యమంత్రిత్వ హయాంలో కోస్తా ఆంధ్ర ప్రాంతాభివృద్ధి మండలి అధ్యక్షత. పి.వి. నర్సింహారావు పాత్రుడైన అనుచరుడుగా రాష్ట్ర స్థాయిలో లభించిన పెద్ద పదవి 'ఇఫ్కో' ఛైర్మన్ పిమ్మట.

రాజకీయాలలో రామచంద్రారెడ్డి గారిది విలక్షణమైన ధోరణి. జిల్లాలో ఆయన ఏ వర్గానికి నిబద్ధతురు కారు; ఎవరికీ అనుచరుడుకాదు; తనకు తనదే ఒక వర్గం; తన మార్గమే తనది. అనేక వారిని ఎదుర్కొన్నారు; జనార్దనరెడ్డిని



ద్వేషించారు; నల్లపురెడ్డి వారికి దూరంగా వున్నారు. అజాత శత్రువైన శ్రీ రేబాల దశరథరామిరెడ్డి ఒక్కరు పెళ్లకూరుకు అభిమాని. అప్పుడు, రాష్ట్రస్థాయిలో శ్రీ పి.వి. సాహచర్యం ఏర్పడినప్పటినుండి ఆయనను వదలకుండా ఆయన అనుచరుడుగా నిలకడగా వుంటున్నాడు.

జిల్లాలో రామచంద్రారెడ్డి గారు సీనియర్ రాజకీయవాది. స్వతంత్ర పార్టీలో వుండగా డాక్టర్ చెన్నారెడ్డితో సహా ఆ పార్టీ ముఖ్యులందరు పరిచితులు. కాంగ్రెస్ శాసనసభ్యుడుగా, పి.వి. అనుచరుడుగా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలూ పరిచితులే. ఈ విధంగా బహుళ సంబంధాలు గల వ్యక్తి పెళ్లకూరు కాని ఆయన దురదృష్టం – తాను ఆరాధించే, సేవించే పి.వి. ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా తాను మంత్రిత్వమే కాదు ఏ పదవి పొందలేక పోయారు. అంతే కాదు, స్వతంత్ర పార్టీలో సహచరుడైన చెన్నారెడ్డి గారి ముఖ్యమంత్రిత్వంలో గాని, ఆ పిమ్మటగాని ఆయన మంత్రిత్వ కొర్కె నెరవేరలేదు. పి.వి. ప్రధానికావడం, తన అనుచరుణ్ణి జ్ఞాపకం పెట్టుకొని ఇఫ్కో పదవి నివ్వడంతో ప్రస్తుతానికి రామచంద్రారెడ్డి గారి కొరత తీరవుంటుంది.

పెళ్లకూరు ఒక విధంగా అదృష్ట వంతుడు. ఇఫ్కో పదవి ప్రకటన జరిగిన తర్వాత ఆయనకు గుండెపోటు వచ్చింది; బైపాస్ ఆపరేషన్ జరిగి త్వరగా కోలుకొని పదవి చేపట్టగలిగారు. ప్రధాని పి.వి. ఆయన్ను మద్రాసు ఆసుపత్రికి వచ్చి పరామర్శించి పోయినప్పటి నుండి ఆయన ప్రతిపత్తి, పరపతి అకస్మాత్తుగా ఆకాశానికి కెగాయి. అందరికీ మాన్యుడయ్యాడు; గౌరవ మర్యాదలందుకుంటున్నారు.

రామచంద్రారెడ్డి గారు ఆ పదవిలో కీర్తితో రాణించాలని, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆకాంక్షిస్తూ, మా శుభాభినందనలు తెలియజేస్తున్నాము.

Yehi..hi...right choice....

Every decision of Sri



is always right

likewise the choice of Sri as IFFCO Chairman



is also absolutely right.

K. VENKU REDDY

పోలీసు రక్షణ జరుగుతుంది. అసలు వీరు ఇంటినుంచి తిరుపతికి ఎందుకు వెళ్లారు? ఎవరు తీసుకు వెళ్లారా? తమంతట తాముగానే వెళ్లారా?

కొరవ 9 పేజీలో

KORA ONCE AGAIN NO : 1 INSTITUTE

IN 1992 EAMCET RESULTS

Our Hearty Congratulations to Our Students

Our Residential College Results

Sr.Inter.	Bi.P.C - 98%
	M.P.C. - 98%

Junior Inter Bi.P.C - 95%
M.P.C - 95%
Max. Marks in MPC - 446 - **B. Satya Kumar** (146134) State Second
Max. Marks in Bi.P.C. - 394 - G.Sridhar (146345)
75% of the Students in MPC Secured 60% Marks
75% of the Students in Bi.PC Secured 60% Marks



L.Saritha
H.No.40668-**Rank-31**



P.Sudhakar
H.No.145070-**Rank-51**



Y.Harish Kumar Reddy
H.No.2384-**Rank-10**



P.R.Mohankrishna
H.No.55172-**Rank-30**



P.RamaRao
H.No.12772-**Rank-52.**




S.V.K.N.SivaRamesh
H.No.41970-**Rank-60**



B.Sreenivasa Vijay
H.No.52395-**Rank-74**



S.Satyarani
H.No.152913-**Rank-86**



G.Narasimha Reddy
H.No.150656-**Rank-91**

List of Successful Candidates EAMCET - 92

MEDICAL

S.No.	Name	H.T.No.	Rank
1.	T. Sri Latha	110668	31
2.	P. Sudhakar	145070	51
3.	P. Rahi Krishna	162749	62
4.	K. Divakar Reddy	146102	76
5.	S. Satya Rani	152913	86
6.	G. Narasimha Reddy	153656	91
7.	G. Sudhidhi	152194	128
8.	K.V. Nageswara Reddy	100515	132
9.	P. Raja Ram Reddy	153594	140
10.	T. Vidya Reddy	142015	143
11.	P. Radhika	112543	171
12.	A. Ramakrishna	153505	173
13.	V. Gudhakar	171369	181
14.	S.B. Praveen Kumar	101121	187
15.	V. Radha Reddy	153722	189
16.	N.V.S. Kalyanya	145043	197
17.	Mahesh Ali Baig	114233	198
18.	V. Sunitha	145765	199
19.	K. Vidya	146506	200
20.	P. Anjaiu Reddy	122309	203
21.	K. Vinutha Devi	153215	206
22.	V. Raj Kumar	153655	221
23.	M. Anita Sriram	113586	231
24.	G. Raja Prasad	140218	233
25.	C. Parthasaradhi	146112	252
26.	Y. Neeraja	101128	254
27.	C. Prathapa Reddy	153421	261
28.	K. Rama	112765	268
29.	A. Sudhya Babu	145940	279
30.	G. Venkata Sri Lakshmi	163142	285
31.	S. Sandhya	153516	286
32.	B. Ashok Kumar	143662	296
33.	N. Rama Kumari	122394	300
34.	J. Anand	153659	301
35.	K. Sujatha	101143	314
36.	P. Rajmohanath Reddy	152908	326
37.	B. Preetha	163470	339
38.	M.V.C. Sekhar Reddy	145854	339
39.	M.K.V. Subba Rao	143460	341
40.	S. Sandeep	151369	350
41.	V.R. Varun Priya	150047	354
42.	S. Vidya	145233	356
43.	D.K. Ravi Prasad	146075	370

For Application Form & Prospectus Send Rs. 40/- M.O. from 1.8.1992 onwards.

List of Successful Candidates - EAMCET - 1992

ENGINEERING

S.No.	Name	H.T.No.	Rank
1.	**Y. Harish Kumar Reddy**	2384	10
2.	P.R. Mohana Krishna	55172	30
3.	P. Rama Rao	12772	52
4.	S.V.K.N. Siva Ramesh	41970	60
5.	G. Sreedevi	52027	68
6.	B. Srinivas Vijay	52395	74
7.	K. Rama Kishore	82240	109
8.	R. Ramesh	51427	132
9.	D. Shyam Kumar	55002	134
10.	B. Mahesh Kumar Reddy	52042	151
11.	B. Rajendra Kumar	82034	178
12.	M. Govind Raju	71784	193
13.	G.N. Sudheer Reddy	51254	218
14.	N.V. Harinnath Rangashary	56883	242
15.	R.B. Pavan Kumar	56381	261
16.	D. Vasubabu	21182	264
17.	V. Santhosh Kumar Reddy	51879	268
18.	M.V.K. Sudhakar	57345	272
19.	P. Vamshidhar Reddy	12737	274
20.	K. Venu Madhav	20968	274
21.	L.V. Praveen Kumar	2460	311
22.	K. Chandrashekhar Babu	5357	333
23.	V.V.V. Sastha Sai	41502	368
24.	K.P. Madhavi	56858	382
25.	B. Venugopal Reddy	50365	383
26.	G. Alex Reddy	6134	405
27.	B. Kiran Kumar Reddy	51761	434
28.	K. Sri Latha	27803	475
29.	D. Balagangadhara Tilak	56096	491
30.	M.S.R. Chandra Sekhar	51341	502
31.	G. Madhu Sagar Reddy	84176	511
32.	K. Venkatanum Reddy	56282	531
33.	M. Krishna Kishore	51464	542
34.	S.R.A. Kiran Kumar	53747	590
35.	K. Sridhar Reddy	45899	593
36.	A. Gopala Rao	50550	601
37.	Ashok Chakradhar Reddy	55513	616
38.	Y. Hmakanth	51505	699
39.	R.N.S. Thirtha Prasad	30372	735
40.	T.Vijaya Krishna	56661	751
41.	M.V. Suresh Babu	52374	754
42.	B. Siva Prasad Rao	52035	870
43.	K. Bhagya Lakshmi	29035	877
44.	D.V. Bhaskar Varma	60827	885
45.	T. Sridhar Reddy	52306	904
46.	V. Jayapavitra Rajesh	12468	1015
47.	G. Saritha	50269	1031
48.	C.V. Sashanma	51811	1047
49.	P. Sasikiran	58278	1104
50.	K. Sri Gowri	46307	1140
51.	Y. Mallikarjuna Reddy	1793	1146
52.	M. Swamalatha	22729	1218
53.	D.V. Ramesh Babu	42064	1264
54.	K. Chennakesavulu	52364	1305
55.	K. Saritha	84161	1315
56.	R. Muthulu	30527	1325
57.	Kh. Sajid Khan	51743	1325
58.	U.L.N. Sudha	58329	1327
59.	N. Ghanasham Harish	52456	1352
60.	V. Sridhar	57721	1359
61.	B. Ch. Reddy	1444	1389
62.	M.V. Subrahmanyam	58224	1402
63.	M. Kishore	57660	1480
64.	Jangiti Sasha	46443	1542
65.	K. Shyam Sundar	50365	1546
66.	V. Vijay	52738	1554
67.	T. Satyanarayana	52375	1586
68.	T. Thulasi Prasad	58456	1679
69.	V. Sai Srinivasulu	30529	1581
70.	Y. Raja Sekhar	51440	1608
71.	L. Kiran Kumar	51267	1618
72.	Ch. Anand Kumar	58053	1631
73.	A. Suresh	51268	1708
74.	S. Ravi Kumar	51977	1730
75.	G. Uma Devi	51624	1739
76.	K. Harendranath	52353	1752
77.	C. Pradeep	58227	1756
78.	L. Sreekanth	52010	1804
79.	Syed Shahid Ajaz Basha	46335	1810
80.	V. Divya Reddy	51501	1847
81.	T. Srinivas	14024	1894
82.	U. Vishal	51681	1894
83.	A. Anuroop Kumar Reddy	52419	1937
84.	T. Sujith Kumar Reddy	51574	1999
85.	J. Kalyan Chakravarthy	1380	2032
86.	V. Shyam Prasad	71563	2096
87.	V. Srinivasa Rao	58048	2100
88.	P. Sai Hari Krishna	2100	2117
89.	B. Surendranath Reddy	52206	2131
90.	B. Suryanarayana	1702	2140
91.	B. Kiran Kumar	56025	2177
92.	U.V. Aditya Phanigopal	55743	2189
93.	L.S. Vishnu Sankar	58270	2236
94.	G. Nimal Kumar	57321	2251
95.	S. Vasanth Reddy	52413	2306
96.	P. Narasimha Rao	58600	2409
97.	L. Thirupathi	50874	2458

MEDICAL

S.No.	Name	H.T.No.	Rank
44.	K. Srikanth	122539	373
45.	K. Neeraja	103581	376
46.	A.V. Vijay Babu	145224	385
47.	R. Sowdya	164060	387
48.	C. Niranjan Reddy	152876	392
49.	K.V.Sasidhar	152965	398
50.	P. Nageswar Reddy	100983	398
51.	P. Suresh	145752	397
52.	Ch. Ramchandra Reddy	153555	408
53.	G. Jagadeeswara Reddy	122587	421
54.	G. Rajasekhar	152713	429
55.	V. Venkateswarlu	171398	429
56.	N.Sreenath	112228	433
57.	K. Hima Bindu	140318	448
58.	N. Anitha	141803	448
59.	D. Roopa	153803	456
60.	J. Rajesh	140407	458
61.	Gavarasu Rahul	153670	461
62.	C. Sugunu	153803	462
63.	D.S. Vamsidharan Reddy	122259	480
64.	M. Pavan	141507	491
65.	J.V. Subba Reddy	141711	490
66.	K. Sucheta	162775	492
67.	S. Suchendra	111562	491
68.	G. Yugendra	101114	494
69.	A.V. Srinivasulu	142060	498
70.	B. Preethi Latha	131137	508
71.	G. Sreekanth	145308	501
72.	M. Venkata Krishna Reddy	153034	527
73.	T. Anitha	140237	527
74.	C. Murali Krishna	152347	529
75.	G. Geetha Devi	145411	540
76.	P. Veni	162094	550
77.	A.V. Suryanarayana Murthy	136130	550
78.	N.V. Venkata Vijaykanth	110986	560
79.	Sk. Abdul Rafi	122106	565
80.	E. Dilip	153667	570
81.	C. Nagathamesh	122287	573
82.	E. Venkata Krishna Kumar	117283	576
83.	D. Aparna	152968	577
84.	P. Indira	140130	586
85.	G. Premod Reddy	146063	591
86.	D. M[illegible]	145290	600

This list is exclusive of ST,SC,BC and other Reservations. Our Long Term & Intensive Coaching Batches Commence in the First Week of September - 1992

నెల్లూరు ముచ్చట్లు

3 పేజీ తరువాయి

బలవంతంగా అపహరించబడ్డారా? అవి విజమైతే వారికి జాబు వ్రాసే అవకాశం ఎట్లా లభించింది? ఇవన్నీ ప్రశ్నలు. పోలీసు లోతుగా విచారిస్తే [illegible] బెల్లడి కావచ్చు.

యూత్ ఫెస్టివల్

నెల్లూరు జిల్లా స్థాయిలో యువజనోత్సవాలు జరపాలని ఎమ్మెల్యే జె.కె.రెడ్డి, ఆనం వివేకానందరెడ్డి ద్వయం నిర్ణయించింది. కలెక్టర్ గారి అధికార యంత్రాంగం సహకారం తీసుకుంటున్నారు. ఆగస్టు 18,19,20,21 తేదీలలో ఆర్భాటంగా జరపడానికి సన్నాహాలు చేస్తున్నారు. ముందు డివిజన్ల స్థాయిలో - నెల్లూరు, నెల్లూరు అర్బన్, కావలి, గూడూరు- కార్యక్రమాలు జరుగుతాయట; తర్వాత జిల్లాస్థాయిలో నెల్లూరు వి.ఆర్. హైస్కూలు, చర్చిమైదానాలలో కార్యక్రమాలు- అథ్లెటిక్స్, స్పోర్ట్స్, క్విజ్, డిబేట్, ఎలొక్యూషన్, డ్రాయింగ్, ఫైన్ ఆర్ట్స్, తదితరాలలో వివిధ స్థాయిలలో పోటీ లుంటాయట. ముఖ్యమంత్రితో సహా పలువురు పెద్దలను పిలుస్తారట. ఎగ్జిబిషన్లు, ఊరేగింపు, క్రీడా విన్యాసం వంటివి ప్రత్యేక ఆకర్షణలట.

హెచ్చుగా వుండే ఇటువంటి కార్యక్రమాలకు యువకులలోనికి చేరువైతే, శ్రీ వివేకానందరెడ్డికి రాజకీయంగా భవిష్యత్తు వుంటుంది.

బాస్కెట్ బాల్

నెల్లూరు జిల్లా బాస్కెట్ బాల్ పోటీలు 9 నుంచి 12 తేదీ వరకు కోలాహలంగా జరిగాయి. క్రీడలప్రియుడు, పోలీసు రిజర్వ్ ఇన్స్పెక్టర్ గా వుండి హఠాత్తుగా మరణించిన యువకుడు రాజశేఖర్ పేరుతో ఆనం యువసోదరులు ఈ పోటీలు నిర్వహించారు. నెల్లూరు బాస్కెట్ బాల్ అసోసియేషన్, ఒలింపిక్ అసోసియేషన్ దీనికి సారథ్యం వహించాయి.

కలెక్టర్ శ్రీ కె.రాజా తొలి రోజు పోటీలు ప్రారంభించారు. ఎమ్మెల్యే శ్రీ జె.కె.రెడ్డి ముఖ్య అతిథి. ఆనం వివేకానంద రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడారు. 16 జిల్లాల నుంచి వచ్చిన బాలబాలికలు పోలీసు బ్యాండ్ నేపథ్య సంగీతంలో మార్చి ఫాస్ట్ చేశారు. శ్రీ పి. రామమూర్తి వందన సమర్పణ కావించారు.

12 తేదీ ముగింపు సభ జాయింట్ కలెక్టర్ శ్రీ ఎం. సాంబశివరావు ముఖ్య అతిథి. ఎస్పి శ్రీ భూపతి బాబు, ఆనం వివేకానంద రెడ్డి, రామనారాయణ రెడ్డి, తదితరులు మాట్లాడారు. డిడిఒ శ్రీ సతీష్ చంద్ర బహుమతులు పంచారు. రాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ సంపత్ కుమార్, శ్రీ రాఘవ రెడ్డి పాల్గొన్నారు.

హైదరాబాదు జట్టు విన్నర్స్‌గా, నెల్లూరు జట్టు రన్నర్స్‌గా గెలుపొందారు.

బలాదిలేహ్యము

నరముల బలహీనత, గుండె దడ, ఆయాసము, బ్లడ్ ప్రెషరు మొదలగు వానిపై పని చేయును. జీర్ణశక్తి, రక్తవృద్ధి, ధాతు పుష్టిబలము ఉత్సాహములకు

200 గ్రాం. సీసా రూ. 40/-

ప్రశస్తమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

జనార్ధన ఆయుర్వేద ఫార్మశీ
4/607, ఉస్మాన్‌సాహెబ్ పేట,
నెల్లూరు - 524 002

గూడురు సబార్డినేటు జడ్జివారి కోర్టులో

OS No. 43/91

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
పొదలకూరు
రెప్రజెంటెడ్ బై బ్రాంచి మేనేజరు-వాది

Vs

చిరుమావిళ్ళ రాఘవయ్య @ రాగయ్య
-ప్రతివాది

నోటీసు

To
చిరుమావిళ్ళ రాఘవయ్య @ రాగయ్య
S/o. వెంకటయ్య,
దాచూరు (గ్రామం)
కలువాయి (మండలం), నెల్లూరు (జిల్లా)

వాది పై నంబరు దావా బాకీ రాబట్టు నిమిత్తం పిటిషను దాఖలు చేసి యున్నందున మీరు 7.8.92 తేదిన పై కోర్టులో ఉదయం 10 గంటలకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెల్పుకోని యెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడును.
వాయిదా 7.8.92

పి. పరాంకుశరావు
వాది తరఫున న్యాయవాది.

నీటిమట్టం

కనిగిరి రిజర్వాయరు 7 తేది	14.8 అ
నెల్లూరు చెరువు	12.1 అ

నెల్లూరు బజారు

మొలగొలుకులు		
	9672	3600/-
	9674	3800/-
ఐ.ఆర్. 20		2700/-
సన్నాలు		2400/-
మొలగొలుకు బియ్యం 70 కి		480/-
బంగారు సవర (8 గ్రా)		3160/-
వెండి 10 గ్రా		78/-

మంత్రివర్గవిస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణమూర్తి, ముద్రగడ పద్మనాభం వంటి కాపునాయకులంతా జనార్ధనరెడ్డిపై కినుక వహించి వున్నారు. రత్నకుమారి అదే ధోరణిలో వుంది. మోహనరంగా మృతిపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశమిచ్చినప్పటికీ, ఆమె అలుక తీరిందని అనుకోవడానికి లేదు. ఈ పరిస్థితులలో సుధీర్ కుమార్‌కు మంత్రిత్వం ఇవ్వడం ద్వారా, కాపు వర్గాలను సంతృప్తి పరచి, సానుకూల పరచుకొనే ప్రయత్నం చేయవచ్చు.

ఈసారి మంత్రివర్గ విస్తరణతో పాటు శాఖల పునర్విభజన సైతం పెద్దఎత్తున జరుగవచ్చునని ఊహ. ముఖ్యమంత్రి దగ్గర ఇప్పుడు పలు ప్రధాన శాఖలున్నాయి. రాత్రి రెండు గంటల వరకు కూర్చున్నా ఫైళ్ల గుట్టలు కరగడం లేదు. ఎంత ఓపిక వున్నప్పటికీ అన్ని శాఖలను ముఖ్యమంత్రి ఒక్కడే నిర్వహించవలసిన అవసరం లేదు; దీనివల్ల ఆయనకు కల్గే ప్రయోజనమూ లేదు. మంత్రులలో మాత్రం తమకు చేయడానికి పని, చూడడానికి ఫైళ్లు లేవన్న అసంతృప్తి ప్రస్ఫుటంగా పెరిగిపోతున్నది. ఈ విస్తరణతో పరిస్థితి సవరింపబడవచ్చు నంటున్నారు.

కార్పొరేషన్ ఛైర్మన్ల విషయంలో ముఖ్యమంత్రి తటపటాయింపు [illegible] ఇంకా మారక పోవడం [illegible] ఇప్పటికీ ఆయన పలు కార్పొరేషన్ ఛైర్మన్లను నియమించలేక పోతున్నారు. నెలకో రెండు నెలలకో ఒకటిగా ఉత్తర్వులు విడుదలౌతున్నాయి. ఈ వారంలో నాలుగు కార్పొరేషన్లకు నియామకాలు చేశారు. నాలుగూ అప్రధానమైనవే.

ఆణిముత్యాలు

2 పేజీ తరువాయి

ఇప్పుడు ఏకంగా స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు; దాని వెంట ఆరవ ర్యాంకు కూడా వచ్చింది. మొదటి స్థానం సందడిలో ఆరవ స్థానం శబ్దం తగ్గిపోయింది కాని, అదీ గర్వపడాల్సిన గెలుపే! ఇంటర్మీడియట్ పరీక్షలలోనూ నారాయణ విద్యార్థులు ర్యాంకుల పంటలు పండించు కొంటుంటారు. ఉత్తీర్ణతా శాతమూ అబ్బురం! హైస్కూలులో అయితే నూటికి నూరు శాతం పాస్ కావడం సర్వ సాధారణం మిక్కడ.

నారాయణ చాలా క్రిందస్థాయి నుంచి పైకెదిగిన యువకుడు. స్వయంకృషితో ఉన్నతికొచ్చిన ప్రతిభావంతుడు. ఆత్మవిశ్వాసం, పట్టుదల, రాత్రింబవళ్లు నిద్రాహారాలు లేకుండా కష్టించే స్వభావం. అతడి విజయానికి కారణాలు. ఈ రోజుకీ కాలేజీలో లెక్కలు నారాయణే చెప్తారు; ఆ పాఠం విన్నవారికి ఆ సబ్జెక్టులో ఇక తిరుగే వుండదు. అంచెలంచెలుగా, వటుడింతైనాడన్నట్లు తాను ఎదుగుతూ, తన సంస్థనూ విస్తరింపజేస్తున్న నారాయణకు మా అభినందనలు.

కోరా కోచింగ్ సెంటర్‌కు 10 వ ర్యాంకు

కోరా కోచింగ్ సెంటర్ ఈ ఏడాది ఇంజనీరింగ్ ఎంట్రెన్స్‌లో 10 ర్యాంకు సాధించింది. నారాయణ కోచింగ్ సెంటర్ ఒక వ్యక్తి స్వయం నిర్మిత శిక్షణాలయమైతే, కోరా కోచింగ్ సెంటర్ ఐదుగురు ప్రతిభా సమన్వితుల సమష్టి కృషి ఫలితం. ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్ అంటుంటారే, ఆ పద్ధతిలో నడిచే సంస్థ ఇది. ర్యాంకుల పంట పండించడంలో వీరిది అందెవేసిన చేయి. మెడికల్ పరీక్షల్లో వీరు తరచూ రాష్ట్ర వ్యాప్త గుర్తింపు పొందుతుంటారు. 1988లో మెడికల్ సెకండ్ ర్యాంకు, 89 లో ఫస్ట్‌ర్యాంకు ఈ సంస్థ విద్యార్థులకే దక్కాయి. ఇంజనీరింగ్, మెడికల్ సీట్లు కల్పి లెక్కిస్తే - రాష్ట్రంలో మరే సంస్థకూ వీరికొచ్చినన్ని సీట్లు రావని ప్రతీతి. 1985 నుంచి ఇప్పటి వరకు దాదాపు వెయ్యి మంది విద్యార్థులు ఈ సంస్థ ద్వారా మెరిట్‌లో మెడికల్ సీట్లు పొందారంటేనే ఈ సంస్థ నైపుణ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. ఇంటర్మీడియట్‌లో వీరి ఉత్తీర్ణతా శాతం ఎప్పుడు 98 పై మాటే; చదువు చెప్పడంలో వీరి అసాధారణ నైపుణ్యానికి, ప్రతిభకు అది నిదర్శనం. ఈ ఏడాది మెడికల్ ఎంట్రెన్స్‌లోనూ ఈ సంస్థ విద్యార్థులు 84 మంది సీట్లు సంపాదించారు. ఎస్‌సి, బిసి రిజర్వేషన్ సీట్లు కల్పితే ఆ సంఖ్య వందదాటుతుంది.

కోరా సంస్థ క్రమశిక్షణకు పెట్టింది పేరు. ఆ ఆవరణంలో [illegible] జరుగుతుంటే అది ప్రైవేటు వ్యాపార విద్యాసంస్థా, లేక సైనిక ట్రైనింగ్ స్కూలా అన్న సందేహం కలుగుతుంది. ఆ క్రమశిక్షణే ఆ సంస్థ విజయానికి శ్రీ రామరక్ష.

ఈ రెండింటికీ సరితూగే మరొక సంస్థ - రత్నం గారిది ! ఆ ముచ్చట్లు పై వారం.



రిటైరైన నెల్లూరు కోఆపరేటివ్ బ్యాంకు జనరల్ మేనేజర్ కృష్ణారెడ్డి గారిని ఘనంగా సత్కరిస్తున్న ఛైర్మన్ వేమారెడ్డి రామచంద్రారెడ్డి.

పంచాంగము

జూలై నెల తిథులు :

ఆషాఢ బహుళ

తే 18	శని	చతుర్థి పూర్తిగ	
తే 19	ఆది	చతుర్థి ఉ.గ.	6.45 వ
తే 20	సోమ	పంచమి ఉ.గ.	8.25వ
తే 21	మంగళ	షష్ఠి ఉ.గ.	9.45 వ
తే 22	బుధ	సప్తమి ఉ.గ.	10.35వ
తే 23	గురు	అష్టమి ఉ.గ.	11.00వ
తే 24	శుక్ర	నవమి ఉ.గ.	10.45వ

స్వయంపాకుల శ్రీనివాసులు
ఎం.ఏ

అపోలో హాస్పిటల్
నెల్లూరు

ప్రఖ్యాత న్యూరాలజిస్టు
డా. రత్నవల్లి, DM (న్యూరాలజి),
అపోలో హాస్పిటల్స్, హైదరాబాదు వారు ప్రతి శనివారము మా హాస్పిటల్ నందు సంప్రదింపులకు లభించెదరు.
గమనిక ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకున్న వారినే చూడగలరు.

నెల్లూరు టౌన్, కొండాయపాళెం. S.NO. 404&405లోని 32 సెంట్ల

స్థలం అమ్మబడును

హద్దులు: తూర్పు: కురువాణం సుబ్బరాఘవయ్య స్థలం ; పడమర: ఉదయగిరి శ్రీరాములు స్థలం; ఉత్తరం: రేవూరు శివరామయ్య స్థలం; దక్షిణం: అనంతబొట్ల వెంకట శేషయ్య స్థలం.

వివరాలకు K.V. సుబ్బారెడ్డి,
23/514, ఫత్తేఖాన్ పేట,
నెల్లూరు. ఫోన్:28910.

ఉద్యోగ ప్రకటన

పి.పి.యమ్.యు.పి.స్కూలు నేతాజీ నగర్, నెల్లూరులో 6 సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల పోస్టులు UN AIDED భర్తీ చేయుటకు ఈ క్రింది విద్యార్హతలు కలవారు అప్లయిచేసుకోవచ్చును. సెలక్షన్ ప్రభుత్వ నిబంధనల మేరకు కమిటీ వారిచే చర్యగైకొనబడును. ప్రకటించిన తేది నుండి వారము రోజులలోగా ఈ క్రింది అడ్రసునకు దరఖాస్తు చేసుకొన వలయును.

విద్యార్హతలు : ఇంటర్‌మీడియట్ పాస్ టి.టి.సి దానికి సమానమైన విద్యార్హతలు.

కరస్పాండెంటు
పి.పి.యమ్.యు.పి.స్కూలు
నేతాజీ నగర్ ఎ.కె.నగర్ (P.O.)
నెల్లూరు-4



CROWN-TV
With Technical assistance from NEC Japan
ఆథరైజ్డ్ డీలర్: నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు
స్టీరియో సౌండ్స్
ట్రంక్ రోడ్, నెల్లూరు

సూపర్ హిట్ ఐదంటే ఐదు— ఫ్లాఫ్ 31!

సీనియర్ నటులు ఎన్.టి. రామారావు నటించిన "సమ్రాట్ అశోక" అక్కినేని నాగేశ్వర రావు నటించిన మూడు చిత్రాలు అంతంత మాత్రంగానే నడిచాయి. "ఘరానా మొగుడు, రౌడీఅల్లుడు" చిత్రాల ఘనవిజయంతో చిరంజీవి తన ప్రథమ స్థానాన్ని పదిల పరుచుకున్నారు. మోహన్‌బాబు చిత్రాలు రెండు హిట్ అయ్యాయి. బాలకృష్ణకు "రౌడీఇన్‌స్పెక్టర్" నాగార్జునకు "కిల్లర్", వెంకటేశ్‌కు "చంటి" మంచి ఊపును ఇచ్చాయి. "మొండిమొగుడు–పెంకిపెళ్ళాం" చిత్రం విజయశాంతి అభిమానులకు ఊపిరునిచ్చింది. "చంటి" చిత్రంతో మీనా బిజీ హీరోయిన్ అయింది. రాజశేఖర్ రెండు చిత్రాలూ విపరీతమైన నిరాశను కల్గించాయి. ముఖ్యంగా ఈయన ద్విపాత్రాభి నయంతో, దాసరి దర్శకత్వంతో వెలువడిన "అహంకారి" చిత్రం అడ్రసు లేకుండా పోయింది. మొత్తం మీద విడుదలైన 70 చిత్రాలలో, 13 డబ్బింగ్ చిత్రాలు పోగా 5 సూపర్ హిట్స్ అయ్యాయి. 16 విజయవంత మయ్యాయి. మరి కొన్ని ఫరవా లేదని పించుకున్నాయి. 31 చిత్రాలు అపజయం పొందాయి.

అక్కినేని మళ్లీ బిజీ!

"కాలేజీ బుల్లోడు" చిత్రం హిట్ అవడంతో చాలా మంది నిర్మాతల దృష్టి మళ్లీ అక్కినేని పై పడింది. అశ్వనీదత్ నిర్మించే వైజయంతి మూవీస్ చిత్రంలో అక్కినేని హీరో. క్రాంతి కుమార్ దర్శకుడు. కథ బాగుండి, పాత్ర నచ్చితేనే గాని అక్కినేని తొందరపడి ఏ చిత్రాన్ని ఒప్పుకోరన్న విషయం సినిమా రంగంలో అందరికీ తెలుసు. అంతే కాదు, అసభ్యకరమైన సన్నివేశాలు, సంభాషణలు లేకుండా ఆయన జాగ్రత్త పడతారు గనుక. ఆయన ఒప్పుకునే కొన్ని చక్కని చిత్రాలను ప్రేక్షకులు ఎదురుచూడవచ్చు.



హల్లో డార్లింగ్ లేచిపోదామా లో వై. విజయ, నరేష్, కోట శ్రీనివాసరావు

నాగేశ్వరరావు చిందులే 'కాలేజి బుల్లోడు'కు ప్రాణం

చిత్రసమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

"కాలేజి బుల్లోడు" చిత్రాని కంతా చెప్పుకో తగ్గ విషయం ఒక్కటే ఒక్కటుంది. ఈ విషయాన్ని గూర్చి చిత్రం చూచిన వాళ్ళు, చూడని వాళ్ళు, ఆనోటా ఈనోటా విన్నవాళ్ళు ఆశ్చర్యంగా చెప్పుకుంటున్నారు. ఈ విషయాన్ని గురించి పత్రికలు విశేషం గా వ్రాశాయి.

ఇంతకూ ఇంతగా ప్రత్యేకించి చెప్పుకోతగ్గ విషయం ఏమిటి? అక్కినేని నాగేశ్వర రావు కాలేజీ బుల్లోడు పాత్రలో, ఈ వృద్ధాప్యంలో ఈనాటి యువనటులను మించి ఉత్సాహంగా, వేగంగా "స్టెప్" డాన్సులు చేసి తన నటనా సామర్థ్యాన్ని ప్రదర్శించటం. అసలు సినిమా పాటల్లో "స్టెప్పు" ప్రవేశ పెట్టిన ఆద్యుడు, "స్టెప్‌డాన్సు" చేసిన తెలుగు సినిమా హీరోల్లో ప్రథముడు అక్కినేని నాగేశ్వర రావే! "అదృష్టవంతులు" చిత్రంలో "స్టెప్" డ్యాన్సులు చేసిన అక్కినేని, కొంతకాలం గా వాటికి స్వస్తి చెప్పి వయస్సుకు తగ్గ పాత్రల్లో కీర్తికెక్కు వచ్చాడు. ఉన్నట్లుండి మరలా ఇరవై సంవత్సరాలు వెనక్కు వెళ్ళి, కుర్రనటుడు హరీష్, కుర్రపిల్లలు జీవన్, డిస్కో శాంతి లతో కలసి అక్కినేని బిక్కపట్టుకున్న యవ్వనంతో కులుకుతూ, కవ్విస్తూ, నవ్వుతూ నవ్వించే కాలేజీ బుల్లోడు పాత్రలో చలాకీగా డాన్సులు చేసి మరలా ఒక సారి తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు.

ఒక మధ్య వయస్సు వ్యక్తి కాలేజీ లో చదవటం పరిపాటే నని సరిపెట్టుకోవచ్చు. కాని ఆ మధ్య వయస్కుడైన కాలేజీ విద్యార్థి తనతో కాలేజీలో చదువుతున్న తన కుమారుని (హరీష్) తోటి, కాలేజీ పిల్లల తోటి కాలేజీ వాతావరణంలో అదే పనిగా డాన్సులు చెయ్యటం విడ్డూరంగాను, చూడ్డానికి చోద్యంగాను వుంటుంది. అసలు ఆ వయసులో తను డాన్సులు చెయ్యవలసిన అవసరమే ముంది అనేది ప్రశ్న. తెలుగు సినిమాల్లో హీరో హీరోయిన్లు వారు ఎంతటి స్థాయిలో వున్నా, ఎంత వయసులో వున్నా పాటలు పాడుతూ గంతులు వెయ్యక తప్పదు. కాలేజీ బుల్లోడు చిత్రం ఫక్తు వ్యాపార చిత్రం కాబట్టి వృద్ధుడైన నాగేశ్వర రావుతో డాన్సులు వేయించి హద్దువాలుడులో సూర్యోదయం చూపి ఆ ప్రత్యేక ఆకర్షణ తో డబ్బు జవురుకోవాలనుకున్నాడు నిర్మాత కాట్రగడ్డ ప్రసాద్.

అక్కినేని డాన్సులు, నటన తప్ప మిగతా ఏ విషయంలోనూ చిత్రం అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేక పోయింది. వృద్ధాప్యంలో పాదం పెట్టాక ఈ చిత్రంలోని హీరో గోపాలకృష్ణ (అక్కినేని) అన్ని రంగాల్లోనూ యువకుల కంటే ఎంతో మెరుగు అని

కొరవ 11 పేజీలో

చుట్టినరీళ్లు దుమ్ము పట్టి పోతున్నాయి!

రాయితీలఆకర్షణతో కొందరు కొత్త నిర్మాతలు చిత్ర నిర్మాణ రంగంలో ప్రవేశించారు. వీళ్ళకు సరైన అవగాహన లేకపోవడంతో రీళ్ళు చుట్టేశారు. ఇలాంటి చిత్రాలను కొనడానికి బయ్యర్లు సాహసించలేకపోతున్నారు. ఇలాంటి చిత్ర నిర్మాతలు ఎందుకు ఈ రంగంలో ప్రవేశించామా అని ఇప్పుడు బాధ పడుతున్నారు. సెన్సార్ వారు కఠినతరంగా ప్రవర్తిస్తే, భారీ చిత్రాలు నిర్మించడమెలా అని కొందరు నిర్మాతలు తలపోస్తున్నారు. ద్వంద్వార్థ సంభాషణలు, అశ్లీల సన్నివేశాలు లేకపోతే చిత్రాలల్ ...క

కొరవ 11 పేజీలో

చంటి విజయంతో రీమేక్‌ల క్రేజ్

ఇతర భాషలలో కాస్త కూస్త విజయవంతమైన చిత్రాలను తెలుగులో నిర్మించే పరుగుపందాలలో ఉన్నారు చాలామంది దర్శక నిర్మాతలు. "రీమేక్" అయితే హీరో హీరోయిన్‌లు వెంటనే కాల్‌షీట్లు ఇస్తారు. ఒకటి రెండు ఏరియాలైనా అమ్ముడు పోవచ్చు "చంటి", అనూహ్యమైన విజయం సాధించడంతో రీమేక్‌ల మీద ఎంత క్రేజ్ ఏర్పడిందంటే, "సుందరకాండ", చిత్రం పునర్నిర్మాణ హక్కుల కోసం పదిహేను లక్షలకు పైగా చెల్లించారట. ఎనిమిది లక్షలకు "జల్లరిపిల్ల" రైట్స్ కొన్నారు మరో నిర్మాత. "ది అఫైర్ జకాల్" ఆంగ్ల చిత్రం ఆధారంగా తయారైన ఓ మలయాళ చిత్రం తెలుగు హక్కుల కోసం కొందరు నిర్మాతలు పోటీ పడ్డారు. దీని వల్ల ఇతర రాష్ట్రానికి ఏటా ఎన్ని కోట్ల డబ్బు చేరుతుందో ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం కల్పించిన రాయితీల మూలంగా మూడు నాలుగు వారాలలోనే పెట్టుబడి డబ్బు వచ్చేస్తుందని నిర్మాతలు రైట్స్ కోసం ఇంత డబ్బు తగలేస్తున్నారు. రాయితీల వల్ల ప్రభుత్వానికి దాదాపు 22 కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోందని ఈ మధ్యనే మన ముఖ్యమంత్రి చెప్పనే చెప్పారు. ఈ రాయితీల కారణంగా నేడు మున్సిపాలిటీలు డబ్బు లేకుండా ఎన్ని ఇబ్బందులు పడుతున్నాయో అందరికీ తెలుసు. కొత్త చిత్రాలకు సబ్సిడీలు ఎందుకివ్వాలని ఇటీవల ముఖ్యమంత్రి సూచన ప్రాయంగా చేసిన హెచ్చరికను దర్శక నిర్మాతలు గుర్తించుకోవాలి.

అంబేత్కర్

నాయుడుపేటలో డాక్టర్‌గా ఉన్న

కొరవ 11 పేజీలో

PRESTIGE INDUSTRIAL TRAINING INSTITUTE

Recognised by Government of Ind a

D.G.E.T. No. 6/1/26/82 TC dt. 31.8.82

Ranganayakulapet :: NELLORE

ADMISSION NOTICE

Application are invited from the eligible candidates for admission into the following Trades from August, 1992 Session.

1. Draughtsman (Civil) . 2 Years S.S.C. Passed
2. Fitter 2 Years S.S.C. Passed
3. Electrician 2 Years S.S.C. Passed
4. Data Preparation and Computer Soft-ware 1 Year Inter passed with Maths, Science and Civics Subjects.

1. Fees will be collected as per Government Order.
2. Candidates will be admitted directly by the Management under Minority Rules of Reservation.

Haji Md. Hyder Chairman

M M Khan, B.E. (Mech) Principal & Correspondent

శ్రీకామాక్షితాయి దేవ్యైనమః

శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం

జొన్నవాడ క్షేత్రం - నెల్లూరు జిల్లా

టెండరు నోటీసు

శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం తాలూకూ ఈ దిగువ కనపరిచిన పనులకు అనుభవము కలిగిన రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారంలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	పని వివరం	అంచనా విలువ	టెండరు దరవాత్తు	పని కాలం	టెండరు ఫారం ఖరీదు
1.	శ్రీ బెజవాడ మేనకూరు వారి సత్రం కరెంటు పనులు	54000/-	1350/-	20 రోజులు	100/-
2.	శ్రీ బెజవాడ మేనకూరు వారి సత్రం శానిటరి పనులు మరి యు వాటర్ సప్లయి పనులు	89000/-	2225/-	20 రోజులు	100/-

షరతులు:

1. టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు 25-7-92తేది వరకు స్వీకరించ బడును.
2. టెండరు షెడ్యూలు తేది 28-7-92నుండి 30-7-92వరకు ఇవ్వబడును.
3. టెండర్లను 31-7-92 మధ్యాహ్నం గం.4-00వరకు స్వీకరించ బడును. అదేరోజు సాయంత్రం గం. 4.30ని దేవస్థానం ఆఫీసు నందు కార్యనిర్వహణాధికారిచే హాజరయిన టెండరు దార్ల సమక్షములో తెరువబడును.
4. ఎట్టి కారణము చూపకుండా ఏ టెండరు నయినను లేదా టెండరు నందు భాగములను కాని తొలగించుటకు గాని, దేవస్థానము వారికి పూర్తి హక్కు గలదు.
5. మిగత షరత్తులు, మరియు వివరములకు ఆఫీసు పనిచేయు వేళలలో వచ్చి తెలుసుకొనవచ్చును.

జి. కేశవులు యం.ఎ.బి.యల్

సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు బాలాజీనగర్ కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు వెనుక సైడు 50అంకణములు స్థలంలో 50అంకణముల కట్టుబడిగల మిద్దె యిల్లు అమ్మబడును. వివరములకు అదే యింట్లో కె. మల్లికార్జునరెడ్డి ఫోన్ నెం 25164. ను సంప్రదించండి!

జనరల్ నోటీసు

నెల్లూరు PDMC వారి కోర్టులో

OP NO. 4/92

పిటీషనర్స్

1. తమ్మిశెట్టి సీతమ్మ, W/o. డిసీజెడ్ పర్సన్, లేట్ వెంకట శేషయ్య. 2. తమ్మిశెట్టి బాలసుబ్రహ్మణ్యం, 3) తమ్మిశెట్టి లత

Vs - Petitioner

తమ్మిశెట్టి లక్ష్మయ్య

పై నంబరున పిటీషన్ తన భర్త తమ్మిశెట్టి వెంకట శేషయ్య, GSD Southern Rly, Perambur, Madras - 23 లో కలాసిగా పనిచేస్తూ 6.1.89 తేదిన చనిపోయి నందున ఆయన వారసురాలుగా పిటీషనర్లకు రాదగు సైకములకు తనను అర్హురాలుగా ప్రకటించి Succession Certificate యిప్పించమని పై కోర్టువారిని కోరినందున సదరు కేసు 30.7.92 తేదికి ఆక్షేపణలు నిమిత్తం వాయిదావేసియున్నారు. ఈ విషయంపై ఆక్షేపణ వున్నవారు పై తేదీన పై కోర్టువారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలను ఖుద్దునగాని లేక వకీలు ద్వారా గాని తెలుపుకోవలెను. లేని యెడల కేసు పరోక్షమున తీర్మానించబడును.

ఎస్. శ్రీనివాసులు రెడ్డి

వాయిదా 30.7.92

కె. సుబ్రహ్మణ్యం

పిటీషనర్ల అడ్వకేట్లు

In the Court of the Subordinate Judge, Gudur

I.A.412/91

OS 126/1987

Syndicate Bank, Podalakur- Petitioner /Plain tiff

Vs

1. Atla Koteswara Reddy Vs others -Respondents/Plantiffs

To

1. Atla Sivakota Reddy (R2) Podalakur (V & C Mandal) Nellore (Dt)

2. Atla Sivasankar Reddy (R3) Podalakur (V& Mandal) Nellore Dt

పై నంబరున పిటీషనరు ఫైనల్ డిక్రీ కోరుతూ పై పిటీషను దాఖలా చేసి యున్నారు. పై పిటీషను నోటీసు నిమిత్తం 30.7.92 కు వాయిదా వేసి యున్నారు. ఆదినం మీరు కాని, మీ తరఫున వకీలు గాని హాజరయి ఆక్షేపణలు తెలుపకున్న మీ పరోక్షంలో తీర్మానించబడును.

ఎమ్. రవీంద్ర రెడ్డి

పిటీషనరు తరఫున వకీలు

సణుగుడు

(4పేజీ కొరవ)

రాజులతో కంపెనీ ఒప్పందాలు, తదనంతర పరిణామాలలో నెల్లూరు, చిత్తూరు జిల్లాలు రెండూ తిరిగి కర్నాటక నవాబు స్వాధీనంలోకి పోయాయి. కలెక్టరు బహుశా తిరిగి వెళ్లిపోయి వుండి వుండొచ్చు. 1792 తర్వాత బ్రిటన్ నెల్లూరులో వున్నది లేనిదీ తెలియడంలేదు. కంపెనీకి ఇక్కడ అవసరం లేదు. కాబట్టి అతన్ని త్రిప్పి పంపేసి వుంటారని వూహ.

తిరిగి 1801 లో లార్డ్‌వెల్లస్లీ కర్ణాటక నవాబును పదవినుంచి తొలగించి, అతడి సామ్రాజ్యాన్నంతటినీ కబళించారు. అప్పటి నుంచి నెల్లూరు పూర్తిగా ఈస్ట్ ఇండియా కంపెనీ స్వాధీనమైంది. గోల్కొండ చక్రవర్తుల ప్రమేయమూ తొలగిపోయింది. 1801 ఆగస్ట్ 2తేది కంపెనీ కలెక్టరుగా జెటి ట్రావర్స్ వచ్చి చార్జి తీసుకున్నాడు. ఆనాటి నుంచి నెల్లూరు జిల్లా ఒక పరిపాలనా యూనిట్‌గా రూపుదిద్దుకోవడం ప్రారంభించింది. ట్రావర్స్, జమీందార్ల నుంచి, పాలెగాళ్లనుంచికప్పాలు దండు కోవడంతో సరిపెట్టుకోకుండా, ప్రత్యక్షంగా ప్రజల నుంచి శిస్తులు వసూలు చేయడం ప్రారంభించారు. జిల్లాలో భూమిశిస్తు వసూలు పద్ధతి ప్రవేశ పెట్టింది ఆయనే. 1801- 1806ల మధ్య కాలంలో శిస్తు వసూలు విధానం అమలులోకి వచ్చింది. అప్పటి వరకు శిస్తు వసూలు ఒక క్రమ పద్ధతిలో జరిగేది కాదు. జమీందార్లుతమ ఇష్టం వచ్చిన తీరులో దండేవారు; శిస్తు నిర్ణయమూ వారి ఇష్టాను సారం జరిగేది. ఇట్లా దండిన శిస్తులు కంపెనీకి కట్టేవారు కాదు. ఏదో ఒక సాకు చూపించి ఎగగొట్టేందుకు చూసేవారు. అప్పటి మద్రాసు గవర్నర్ ఎర్కిన్ సన్ దీనిని సరిదిద్దడానికి, నిర్ణీత కప్పం వసూలు విధానం రూపొందించడానికి ఒక కమిటీని నియమించారు. దాని పేరు 'సర్క్యూట్ కమిటీ.' అయితే ఆ కమిటీ ఇచ్చిన నివేదిక గవర్నర్ ఎర్కిన్ సన్‌కు నచ్చలేదు. దాన్ని ప్రక్కన పారేశారు. జెటి ట్రావెర్స్, జిల్లా పరిస్థితుల కనుగుణంగా శిస్తు వసూలు పద్ధతి అమలు చేశారు. అయితే అది పూర్తిగా అమలుకు రాక ముందే 1806-07 లలో జిల్లాలో సంభవించిన భయంకరమైన కరువు వల్ల శిస్తు వసూలుపద్ధతి అస్తవ్యస్థమై పోయింది.

కలెక్టరేట్‌లో వున్న 1874నాటి పరిపాలనా నివేదిక సైతం ఈ చరిత్రను ధృవపరుస్తున్నది. ఆ నివేదికలో 1790నాటి నెల్లూ రు చరిత్రకు సంబంధించిన భాగం ఇదీ-

" In 1790, on the breaking out of the war with Tippoo, the English resolved to under take the direct Management of the revenue of carnatic, which had long been pledged to them by the Nawab. Mr. Dighton was appointed as the first collecter of Nellore, and Mr. Erskine of Ongole. At the Conclusion of peace with Tippoo in 1792, the administration was resto red to the Nawab; but it was permanently assumed by the British in 1801."

ఇదీ చరిత్ర ! ఈ ప్రకారం చూసినా 1790లేదా 1792లలో నెల్లూరు జిల్లా ఏర్పడినట్లు దాఖలాలు కన్పించడం లేదు. 1790లో నెల్లూరు జిల్లాను ఒక పరిపాలనా యూనిట్‌గా రూపొందించక పోవడమే కాదు, కనీసం అట్లా రూపొందించ డానికి ప్రయత్నమూ జరగలేదు. జమీందార్లనుంచి కప్పందండు కోవడానికి ఒక ఏజెంట్‌గా మాత్రమే తొలి దినాల్లో కలెక్టరు నియమితులైనారు. అతడికి తోడుగా ఈస్ట్ ఇండియా కంపెనీ ఎవరినీ పంపలేదు. 1801లో జెటి ట్రావర్స్ వచ్చినపుడు మాత్రమే, ఆయన వెంట బ్రిటీషు సైన్యం నెల్లూరు వచ్చింది. శిథిలావస్థలో వుండిన నెల్లూరు కోట పునర్నిర్మాణం చేపట్టింది. ఈ పరిస్థితులలో నెల్లూరు ద్విశతాబ్ది ఉత్సవం జరపడం సముచితమౌతుందా?

ఈ లెక్క ప్రకారం జిల్లా వయస్సు రెండు వందల సంవత్సరాలు నిండని మాట ఎంత నిజమో, నెల్లూరు జిల్లా వయస్సు రెండు శతాబ్దాలేనని భావించడమూ అంతేపొరపాటు. క్రీ.శ. 570 కాలం నాటికే నెల్లూరు ఏర్పడి వుందని డాక్టర్ సి.వి. రామచంద్రరావు గారి అభిప్రాయం. పల్లవులలో ప్రసిద్ధుడైన సింహవిష్ణువు అనే రాజు 570-600ల మధ్య విక్రమ సింహపురం నిర్మించి, 'అవని సింహ' అనే బిరుదు పొందాడట. అంటే నెల్లూరు జిల్లా వయస్సు, చరిత్ర 14 శతాబ్దాలు పై బడినది. పల్లవులు, చోళులు, చాళుక్యులు, పంద్రంగులు, తెలుగు చోడులు, కాకతీయులు, మనుమసిద్ధి, పాండ్యులు, రెడ్డి ప్రభువులు, విజయనగర సామ్రాజ్యాధిపతులు, గజపతులు, తదితర రాజులందరూ నెల్లూరును పరిపాలించినట్లు శిలాశాసనాలున్నాయి; స్పష్టమైన చారిత్రకాధారాలున్నాయి. ఒక్క నెల్లూరు రంగనాయకుల స్వామి దేవాలయం లోనే 12 నుంచి 16 శతాబ్దం వరకు నెల్లురు చరిత్రను స్పష్టం చేసే శాసనాలు పలు లభ్యమైనాయి. రంగనాయకుల స్వామి దేవాలయం కట్టి (క్రీ.శ. 1000) దాదాపు వెయ్యి సంవత్సరాలైందని అంచనా. ఇంత సుదీర్ఘమైన చరిత్ర కల్గిన నెల్లూరును రెండు శతాబ్దాల జిల్లాగా పరిగణించడం చరిత్రకు అపచారం చేయడమే అవుతుంది.

నెల్లూరు నగరం సంగతి చూసినా, చాలా పురాతన చరిత్ర కలిగినది కావడం గమనార్హం. వెయ్యేళ్లు పై బడిన పురాతన పట్టణం మనది. 11,12 శతాబ్దాల నాటికే నెల్లూరులో **ఈనాటికీ** వున్న దర్గామిట్ట, **మూలపేట,** రంగనాయకుల పేట ప్రాంతాలున్నాయి. 575 లో పల్లవులు నెల్లూరు **టౌన్‌ను** తొలిగా నిర్మించిన సంగతటుంచి**తే,** ఆధునిక టౌన్ నిర్మాతగా స్వర్గీయ బంగోరె పరిశోధనలో తేలిన వేసాలమారు (వేమాలశెట్టి బావి సృష్టికర్త) నెల్లూరును నిర్మించి రెండు వందల ఏళ్లు దాటింది. గోల్కొండ సుల్తాన్‌ల కాలంలో వేసాల మారు నెల్లూరును నిర్మించారని ఒక చారిత్రక కథ. ఆనాడు గోల్కొండ నవాబుల సుబేదారు వుండిన ప్రాంతమే ఈనాటికీ సుబేదారు పేటగా పిలువబడుతున్నది.

ఇంత పెద్ద చరిత్ర వున్న నెల్లూరును రెండు వందల ఏళ్ల పడుచు జిల్లాగా వర్ణించి, సంబరం చేసుకోవడం అంత సమంజసం కాదని నా అభిప్రాయం. పెద్ద ఎత్తున ఉత్సవాలు జరపడానికి వెతికితే ఇంకో సందర్భమూ దొరకదా? చరిత్ర వక్రీకరించారన్న చెడ్డపేరు ఎందుకు కొని తెచ్చుకోవడం?

పినాకినీ తీరం

(2 పేజీ కొరవ)

ప్రాశస్త్యాన్ని ఒక్కసారి జ్ఞాపకం తెచ్చుకోవడానికి ఒక వుత్సవాన్ని తలపెట్టడం సముచితమే ; సమర్థనీయమే!

పల్లవుల నుండి ఆర్కాట్ నవాబుల వరకు ఎందరో రాజులు, రాజరికాలు నెల్లూరును ఏలి వుండవచ్చు. కాని అన్ని రంగాలలో పరిపాలన క్రమబద్ధీకరణ జరిగింది బ్రిటీష్ వారి హయాంలోనే. జిల్లా అధికారి మొదలు, గ్రామాధికారి వరకు పరిపాలనా వ్యవస్థ ఏర్పడింది వారి కాలంలోనే. దండయాత్రలు, యుద్ధాలు, విజయాలు -పతనాల వంటి ఒడిదుడుకులు లేకుండా సుస్థిరంగా ప్రభుత్వం నడిచింది ఆ సమయంలోనే. నేటి పాలనా వ్యవస్థ నాటి ప్రభుత్వ పునాదుల మీదనే కొనసాగుతున్నది. కాబట్టి ఆకాలాన్ని ద్విశతాబ్ది వుత్సవాలకు ప్రమాణంగా తీసుకోవడంలో దోషం వుండదు. చరిత్రకారులు ఏ విధంగా అభిప్రాయ పడినా ఈ వుత్సవాల వుద్దేశ్యం అది గానే వుండాలి.

ఈస్టిండియా కంపెనీ 1790 లోనే నెల్లూరులో అడుగుపెట్టినా, పదేళ్లపాటు వారు నియమించిన కలెక్టర్ జిల్లా అధికారిగా వుండినా, ఆర్కాట్ నవాబు క్రింద కొలుదార్లే తప్ప, స్వతంత్రంగా పరిపాలనను చేబట్టింది 1801 లోనే. 1801 నుండి 1809 వరకు ఎనిమిదేళ్ల పాటు కలెక్టరుగా పని జేసిన జె.టి. ట్రావెర్స్ పరిపాలనాపరంగా జిల్లా రూపాన్నే మార్చేశాడు. చట్టబద్ధమైన పాలన సర్వే, శిస్తువసూళ్లవగైరా ఏర్పాట్లన్నీ అతను రూపొందించినవే. కొన్ని మార్పులు చేర్పులకులోనైనా ఆ పద్ధతే నేటికీ కొనసాగుతున్నది. ఆనాటి ట్రావెర్స్ మొదలు నేటి కొప్పుల రాజు వరకు ఈ రెండు వందల ఏళ్లలో 156 మంది కలెక్టర్లు జిల్లాను పరిపాలించారంటే ఆ వ్యవస్థ అట్లనే కొనసాగు తున్నదనుకోవాలి.

ఈ రెండు వందలేళ్లలో నెల్లూరు భౌగోళికంగా రూపం మారకుండా పోలేదు. ఒంగోలు ఒకప్పుడు నెల్లూరు జిల్లాలోని భాగం; అది వేరైపోయింది. ఆ పిమ్మట తరతరాలుగా నెల్లూరుతో అనుబంధం కలిగిన కందుకూరు డివిజన్ లోని నాలుగు తాలూకాలు కొత్తగా ఏర్పడిన ప్రకాశం జిల్లాకు బదలీ అయ్యాయి. మూడో సారి కూడా జిల్లా నుండి మరో భాగాన్ని ఖండించాలని పాలకులకు ఆలోచన కలుగుతున్నది. ఈ విధంగా ఇంకెన్ని మార్పులు జరగ బోతాయో ఎవరికెరుక?

మొదటనే ప్రస్తావించాను - జిల్లా పుట్టుకను గూర్చి, ద్విశతాబ్ది వుత్సవ ఔచిత్యాన్ని గూర్చి భిన్నాభిప్రాయాలు న్నాయని. ఎన్ని భేదాలున్నా జిల్లా పరిపాలనా వ్యవస్థ సువ్యస్థితమైంది బ్రిటీష్ వారి హయాంలోనే అనేది కాదనలేని సత్యం. అటువంటప్పుడు ఒక సంబరం జరుగుతుంటె, అదీ జిల్లాకు సంబంధించి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతుంటె ఎందుకు సంతోషించకుండా వుండాలి అనేది నా వ్యక్తిగత అభిప్రాయం.

ఇందులో ఒక విశేషం - తొలి బ్రిటీష్ కలెక్టరు ట్రావెర్స్ అనుకుంటె ఆయన కలెక్టరుగా చార్జి తీసుకున్నది 1801 ఆగస్టులో. బ్రిటీష్ ప్రభుత్వం అంతరించింది 1947ఆగస్టులో. ఈ విధంగా ఆగష్టు నెలకు రెండు విధాలుగా ప్రాముఖ్యముంది. ద్విశతాబ్ది వుత్సవాలు ఆగష్టులో జరిగేటట్లుంటే వాటి విశేషమూ ద్విముఖంగా వుంటుంది!

NSD

జనవాణి

3 పేజీ కొరవ

సంఘటనౌతుందా?

తొందరపడి ఉత్సవానికి తేదులు నిర్ణయించడానికి ముందు ఈ విషయంలో సమగ్ర చరిత్ర పరిశీలన జరిపించి, వివిధ చారిత్రకాంశాలను అధ్యయనం చేసి, ఉత్సవాల నిర్వహణకు నిర్దిష్టమైన సందర్భం నిర్ణయించి అప్పుడు ఏర్పాట్లకు దిగడం సమంజసం. కలెక్టర్ నియామకం ఆధారంగా ద్విశతాబ్ది ఉత్సవాలు జరపడం ఎంత వరకు సముచితమో, విజ్ఞులు, మేధావులు, చరిత్రకారులు ఆలోచించాలి.

-ఐ.వి. రఘురామమూర్తి

నెల్లూరు.

మితిమీరి పోతున్న టౌన్ బస్‌ల ఆగడాలు

రానురాను నెల్లూరులో టౌన్ బస్‌ల ఆగడాలు మరీ మితిమీరి పోతున్నాయి. ఒక్కొక్క స్టాపింగ్‌లో కొన్ని బస్సులయితే ఆగితే కదలవు. స్టాపింగ్‌ను వదలవు. ప్రయాణీకులు ఎన్నో పనుల మీద వెళ్లాల్సి ఉంటుంది. అదేమని అడిగితే "అంత అవసరమైతే ఆటోలో వెళ్లండి, లేకుంటే కారులో వెళ్లండి" అంటూ గొడవ. ఒక మినిమం టైమ్ అంటూ లేదు. ఎవరైనా ఒకరిద్దరు అడిగితే వాళ్లమీద దూకుతారు. మిగిలిన ప్రయాణీకులు ప్రేక్షకులే అవుతారు. మౌన సంస్కృతి ఇంకా మన జనాన్ని వదల లేదు.

అందువల్లే ఈ టౌన్ బస్ వాళ్ల దౌర్జన్యాలు సాగిపోతున్నాయి. వాళ్లకున్న మూక బలంతో ప్రయాణీకుల్ని పశువులకన్నా హీనంగా చూస్తున్నారు. మాట్లాడుతున్నారు. ఇష్టమొచ్చినంత సేపు ఒకే స్టాపింగ్ లో పడి ఉండటం, కదిలితే యమ స్పీడుతో రోడ్డపై స్వైర విహారం చేయడం, ఆడవాళ్లు, వృద్ధులు, చిన్నపిల్లలు లోపల ఉంటారన్న ఇంగిత జ్ఞానం లేకుండా డ్రైవ్ చేస్తున్నారు. ఈ ఆగడాలకు అంతం లేదా? ఈ దుర్మార్గం ఇలా సాగిపోవలసిందేనా ? ప్రయాణీకుల లాగానే ప్రభుత్వశాఖలూ మౌన వ్రతం పూనాయా ? -

జయింపు కృష్ణ

నెల్లూరు.

వధువు కావలెను

వాగాలన్నులు కలిగిన M.S.పాసై కంప్యూటర్ ఇంజనీరుగా అమెరికాలో ఉద్యోగం చేస్తూ సంవత్సరానికి 60,000 డాలర్లు సంపాదిస్తున్న 26సం. 5.8" ఎత్తు గల అందమైన రెడ్డి వరునకు, అదే కులమునకు చెందిన డాక్టరు/ ఇంజనీరు/ P.G. చదివి అమెరికా వెళ్ళుటకు యిష్టపడు ఉన్నత కుటుంబం లోని వధువు కావలెను.

వివరములకు సంప్రదించండి

సుమంగళి (వివాహ సమాచార కేంద్రం) 5/202సాలి వీధి, స్టోన్‌హౌస్ పేట, నెల్లూరు-2ఫోన్-23197.

సింహపురి

(4వ పేజీ తరువాత)

మనుబోలు కోదండ రామిరెడ్డి, యర్లపల్లి గోవిందరెడ్డి, పురుషోత్తమనాయుడు, పంచాగ్నుల జానకిరామయ్య, గొంగా బలరామ రెడ్డి తదితరులు స్వామిజీ నుంచి అనుగ్రహ పత్రాలు స్వీకరించారు. శ్రీ జలపావులూరు కామేశ్వరరావు, శ్రీ తంగిరాల వెంకట సుబ్బయ్యలను సన్మానించారు. సభా కార్యక్రమ నిర్వహణ అంతా గోనుకొండవారిదే!

ఐఎంఏ నిరసన

డాక్టర్ల బంద్

బందలు, నిరసనలకు డాక్టర్లు అలవాటు పడిపోతున్నారు. వైద్య సేవలను వినియోగదారుల చట్ట పరిధిలోకి తీసుక రావాలనే ప్రయత్నానికి నిరసనగా 15తేది ఉదయం అరపూట నెల్లూరు డాక్టర్లందరూ తమ క్లినిక్‌లు, నర్సింగ్ హోంలు మూసివేసి నిరసన ప్రకటించారు. దేశంయావత్తు జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగమిది. ఈ సందర్భంగా ఐఎంఏ నెల్లూరు శాఖ సమావేశం జరిపారు. జాయింట్ కలెక్టరుకు వినతి పత్రం సమర్పించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.మధుసూదన శాస్త్రి, ఉపాధ్యక్షుడు డాక్టర్ జెట్టి శేషారెడ్డి, కార్యదర్శి డాక్టర్ పూండ్ల శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

జనతాదళ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

రాష్ట్ర జనతాదళ్ కార్యవర్గ సమావేశం 14తేది నెల్లూరులో జరుగుతుంది. ఉదయం కార్యకర్తల సమావేశం, ఊరేగింపు, బహిరంగ సభ జరుగుతాయి. జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ఈ సభలు నిర్వహిస్తారు.

వేలం ప్రకటన

కాలంపరిమితి గడిచినప్పటికి విడిపించని పద్దులు

1.శ్రీ ధర్మిచంద్. పాన్ బ్రోకరు పి.బి.యల్ నెం.11.రు డోరు నెం.177. బజారు వీధి. తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడచినప్పటికి విడిపించని 01-01-91నుండి30-06-91వరకు గల నెం.3402నుండి 5373వరకు గల పద్దులు 29-07-92వ తేదిన ఉదయం10.00A.M.నుండి డోరు నెం.177 బజారు వీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము వేయబడును.

2.శ్రీమతి శాంత కె.ఎస్. పాన్‌బ్రోకరు, పి.బి.యల్.నెం. 82, డోర్ నెం.177 బజారు వీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 09-02-91నుండి 30-06-91వరకు గల నెం.2193నుండి 2539వరకు గల పద్దులు 29-07-92వ తేది మధ్యాహ్నం 2.00P.M. గంటలనుండి డోరు నెం.177. బజారు వీధి. తిరుపతిలో బహిరంగముగా వేలము వేయబడును.

3.శ్రీ ధర్మిచంద్ శాంతికవర్ చౌదరి ,పాన్ బ్రోకరు పి.బి.యల్ నెం.89. డోరు నెం.177బజారు వీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 9-01-91నుండి 29-06-91వరకు గల నెం.4187 నుండి4970వరకు గల పద్దులు 30-07-92వ తేది ఉదయం 10.00.A.M.నుండి డోరు నెం.177బజారు వీధి. తిరుపతిలో బహిరంగ వేలము వేయబడును.

4.శ్రీధర్మిచంద్ &సన్స్. పాన్ బ్రోకరు, పి.బి.యల్ నెం.7డోరు నెం. 177బజారు వీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 07-01-91నుండి 30-06-91వరకు నెం.5575 నుండి 6324వరకు గల పద్దులు 30-07-92వ తేది మధ్యాహ్నం 2.00 గంటల నుండి , డోరు నెం177 బజారు వీధి తిరుపతిలో బహిరంగముగా వేలము వేయబడును.

5.శ్రీడి. శాంతిలాల్ చౌదరి &సన్స్ పాన్ బ్రోకరు పి.బి.యల్ నెం.77 డోరు నెం.39, బజారు వీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడచినప్పటికి విడిపించని 06-8-90నుండి 24-06-91వరకు గల నెం.1730నుండి 2155వరకు గల పద్దులు 31-07-92వ తేదిన ఉదయం 8.00A.M.గంటల నుండి డోరు నెం.39బజారు వీధి, తిరుపతిలో బహిరంగంగా వేలము వేయబడును.

6.శ్రీశాంతిలాల్ సౌబాగ్ కవర్ చౌదరి ,పాన్ బ్రోకరు పి.బి.యల్.నెం. 92డోరు నెం.39.బజారు వీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 06-02-91నుండి 17-06-91వరకు గల నెం.940 నుండి 1012 వరకు గల పద్దులు 31-07-92వతేది మధ్యాహ్నం 2.00గంటల నుండి డోరు నెం.39 బజారు వీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము వేయబడును.

7.శ్రీమతి కేలిబాయి, పాన్ బ్రోకరు పి.బి.యల్ నెం.23డోరు నెం. 39 బజారు వీధి ,తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడచినప్పటికి విడిపించని 09-03-91నుండి 08-06-91వరకు గల నెం.99నుండి 113వరకు గల పద్దులు 31-07-92వతేదిన మధ్యాహ్నం 4.00 గంటల నుండి డోరు నెం. 39.బజారు వీధి.తిరుపతిలో బహిరంగముగా వేలము వేయబడును.

కె.వి. రామకృష్ణారావు

ప్రభుత్వము నియమించిన వేలముదారు

No-11/268-సంతపేట నెల్లూరు-524 001.

చిత్రసమీక్ష

(9 పేజీ తరువాత)

నిరూపిస్తుంది ఈ చిత్రం. అతను సాధించిన గొప్పతనం డాన్సుల్లో నూ, క్రికెట్ ఆటల్లోనూ, ఇంకా మరికొన్నిట్లోనూ, చూపబడింది. ఈ సన్నివేశాలన్నిటిలో అక్కినేని చేసిన డాన్సులు తప్ప మిగతా అన్నీ నీరసంగా వున్నాయి. చాలా కృత్రిమంగా కూడా వున్నాయి.

గోపాలకృష్ణ ఆ వయసులో చదువుకోవలసిన అవసరం ఒకటి చూపారు. "ఛాంబర్ ఆఫ్ కామర్స్" ఎన్నికల సందర్భంగా పాత ప్రెసిడెంటు (సత్యనారాయణ) గోపాలకృష్ణను చదువురాని మొద్దుగా విమర్శిస్తాడు. ఆ తిట్టు గోపాలకృష్ణ లోని నిరక్షరాస్యతను లేవగొట్టింది. సమాజంలో గౌరవమర్యాదలు పొందాలంటే మనిషికి విద్య ఎంతో అవసరమని అతని తలపుకు తట్టింది. వెంటనే చదవటం ప్రారంభిస్తాడు. "అక్షరజ్యోతి" మీద అనర్గళంగా ఉపన్యాసం యివ్వగలంత మేధావి గా విద్యలో ఎదుగుతాడు గోపాలకృష్ణ. ఈ విధంగా నిరక్షరాస్యత నిర్మూలనపై కొంత ప్రచారం జరిగింది.

దర్శకుడు శరత్ అక్కినేని డాన్సులపై చూపిన శ్రద్ధ మిగతా అంశాలపై చూపలేదు. కాలేజీలో లెక్చరర్లు గోపాలకృష్ణ పట్ల ప్రవర్తించిన తీరు, కాలేజీలో స్టూడెంట్ల బాధలను గూర్చి చెప్పిన వైనం, ర్యాగింగ్, క్లాసులో పాఠాలు చెప్పిన విధానం, ఇంకా చాలా విషయాలు చౌకబారుగా వున్నాయి. సత్యానంద్ మాటల్లోనూ చురుకుదనం లేదు. వేటూరి పాటలు, వాటికి జోడించిన రాజ్–కోటి సంగీతం ప్రేక్షకులను మెప్పించలేదు. మహీధర్ కెమెరా పనితనం బాగుంది.

జగ్గమోహన్, బ్రహ్మానందం, వై. విజయ హాస్యం బాగుంది. సరస్వతి అనే సంస్కారవతి అయిన లెక్చరర్ పాత్రలో రాధిక హుందాగా నటించింది. హరీష్ పర్వాలేదు. అక్కినేని వటవృక్షం క్రింద అతను అంతగా ఎదగలేకపోయాడు. సత్యనారాయణ స్వాభావికంగా నటించాడు. జీవన్ డాన్సులు బాగున్నాయి.

చుట్టినరీళ్ళు

(4 పేజీ తరువాత)

ఆకర్షణ ఏముంటుందని, రిపీట్ ఆడియన్స్ ఎలా వస్తారని వీరి వాదన. కాని, సెన్సార్ వారు కత్తిరించిన దృశ్యాలను జోడించి ప్రదర్శించితే ఐదులక్షల రూపాయల జరిమానా, లేక ఐదేళ్ల కారాగార శిక్ష విధించబడే విధంగా నిబంధనలు రూపొందించడంతోనిర్మాతలకు దిక్కుతోచకుండా ఉంది. హాస్యం పేరుతో బూతులు పుష్కలంగా జోడిస్తూ కొంత వరకు చిత్ర నిర్మాణం సాగించిన నిర్మాతల పరిస్థితి అయోమయంగా ఉంది.

భ్రష్టుపట్టిపోయిన సినిమా రంగాన్ని ప్రక్షాళన చేసే ఉద్దేశ్యంతో సెన్సార్ బోర్డు తీసుకున్న కొత్త నిర్ణయాలు బాగున్నాయి. పక్షపాత వైఖరి చూపకుండా రాజకీయాలకు తావివ్వకుండా, ఏ ఒత్తిడికిలొంగకుండా ఆ నిర్ణయాలను విజయవంతంగా అమలు పరచగలిగినప్పుడే సెన్సార్ కత్తెరకు విలువ ఉంటుంది.

చంటి

(4 పేజీ తరువాత)

నేను మా నెల్లూరు జిల్లా పరిసర గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినప్పుడల్లా భారత రాజ్యాంగ నిర్మాత, దళిత జాతి నేత అయిన డాక్టర్ అంబేత్కర్ గురించి ప్రజలకు వివరిస్తుంటే దాన్ని, అన్ని ప్రాంతాల ప్రజలూ తెలుసుకోవాలంటే సినిమాగా తీస్తే మంచిదనిపించింది. ఈ విధంగా ఈ చిత్ర నిర్మాణానికి నేను ఫౌండర్ అయితే, దీనికి ఫౌండేషన్ వేసింది. నెల్లూరు జిల్లా కలెక్టర్ కె. రాజాగారు అన్నారు డాక్టర్ పద్మావతి. ఈమె నిర్మించే "డాక్టర్ అంబేద్కర్" చిత్రంలో ఆకాశ్ ఖురానా ప్రధాన పాత్రధారి; జె.వి. సోమయాజులు, బెనర్జీ, రాళ్ళ శేషగిరి రావు, శ్రీ హరిమూర్తి, రోహిణీ హట్టంగడి, సీనాగుప్తా ఇతర పాత్రధారులు. రచన: ఎం.వి.ఎస్. హరనాథరావు. గీతాలు: సి. నారాయణ రెడ్డి, నిర్మాణ పర్యవేక్షణ :కె.ఎస్.రామారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: భరత్; ఆగస్టు 15 న విడుదల.

చక్కెర

(4 పేజీ తరువాత)

50 లక్షల పెట్టుబడి పెట్టి, కొత్త యంత్రాలు అమర్చి, పై సీజన్ నుంచి రోజుకు 1600 నుంచి 1700 టన్నులకు పెంచే ప్రతిపాదన వుందట క్రమక్రమంగా దీన్ని 2500 టన్నులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు.

అనుకున్నవన్నీ అనుకున్నట్లు జరిగితే రెండేళ్లలో ఫ్యాక్టరీ పూర్తిగా అప్పుల ఊబి నుంచి బయటపడుతుంది. ఆర్థిక సంస్థలకు, బ్యాంకులకు, 1990 లో కోటి 17లక్షలు అప్పులుంటే, ఇప్పుడది 67 లక్షలకు తగ్గిపోయింది. ప్రభుత్వానికి కట్టాల్సిన అప్పులను షేర్లుగా మార్పిడి జేసే ప్రతిపాదన పరిశీలనలో వుంది.

సుబ్బారెడ్డి గారి దృష్టిలో ఫ్యాక్టరీ ఆయన స్వంతం; ఫ్యాక్టరీ లాభం తన లాభం; ఆ చిత్తశుద్ధి, అంకిత భావమే ఫ్యాక్టరీ పురోగతికి కారణమౌతున్నాయి. ఎన్నికలో వచ్చిన పదవీ కాలం పూర్తయిన తర్వాత కూడా పర్సన్ ఇన్‌చార్జిగా నియమించినందుకు ముఖ్యమంత్రి ప్రతిష్టను కాపాడారు సుబ్బారెడ్డి గారు. ఆయనకు మా అభినందనలు.

మినిస్టర్స్ ప్రోగ్రాంనకు, గ్రానైట్, మార్బుల్ శిలాఫలకములు, వెలకం బ్యానర్సు, వెల్‌కంగేట్లు, అన్నిపార్టీల జండాలు, బ్యాడ్జీలు, రాజకీయ నాయకుల నిలువెత్తు తైలవర్ణచిత్రాలుతయారైయున్నవి.

సంప్రదించండి.

ఫోన్: 24592

"ముని ఆర్ట్స్"

REGD UNIT

ESTD - 1946

సంతపేట మండపమువద్ద

5వ బిల్డింగ్

నెల్లూరు.

పరివిత్తనములు

NLR 28600

MTU 4870

MTU 2067

మా వద్ద వున్నవి

కావలసిన వారు

మందిపాటి గోపాలరెడ్డి

కాకుపల్లి.

గూడూరు డి.ము. కోర్టులో

OS 42/91

రాపూరు వెంకటయ్య –వాది

Vs

సి.హెచ్. నరసయ్య –ప్రతివాది

సిహెచ్ నరసయ్య, S/o. పిచ్చయ్య అనువారికి

పై నంబరు వాది నీ పై ప్రోనోటు దావా తెచ్చియున్నందున మీకు ఆక్షేపణలున్న యెడల 17.8.92 తేది ఉదయం 10 గంటల పై కోర్టులో హాజరై తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎమ్. దశరథరాం

వాది అడ్వకేటు

కోవూరు ప్రిన్సిపల్ డి. ము. వారి కోర్టులో

IA 259/92 - OS 239/91

సిండికేటు బ్యాంకు, ఇనకపల్లి –పిటీషనరు/వాది

Vs

బీద ధర్మయ్య –రెస్పాండెంటు/మొదటి ప్రతివాది

రెస్పాండెంటు తాలూకు ఇనకపల్లి సిండికేట్ బ్యాంకులో వున్న 15677.00 రూపాయలు జప్తి చేయమని పిటీషనరు రెస్పాండెంటు మీద పిటీషను పెట్టి వున్నందుకు రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తము 3.8.92 తేది వాయిదా వేసి వు... రెస్పాండెంటు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తనకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల Exparte గా తీర్మానించబడును.

కలికి కోదండరామిరెడ్డి

పిటీషనరు అడ్వకేటు

కోవూరుప్రిన్సిపల్ డి.ము. వారి కోర్టులో

OS 238/91

సిండికేట్ బ్యాంకు, ఇనకపల్లి –వాది

Vs

1. బీద పద్మావతమ్మ
2. బీద ధర్మయ్య –ప్రతివాదులు

వాది పై నంబరున ప్రతివాదుల మీద దావా చేసి నందుకు ప్రతివాదులకు నోటీసు నిమిత్తము 3.8.92 తేది వాయిదా వేసి వున్నది. ప్రతివాదులు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల Exparte గా తీర్మానించబడును.

కలికి కోదండరామిరెడ్డి

వాది అడ్వకేటు

N నారాయణ కోచింగ్ సెంటర్ నారాయణ కోచింగ్ సెంటర్ నారాయణ కోచింగ్ సెంటర్ N

N

నారాయణ కోచింగ్ సెంటర్

14/72, హరనాథపురం, నెల్లూరు.

1992- EAMCET

ఇంజనీరింగ్‌లో



స్టేట్ 1st ర్యాంకు



ఎమ్. రామనాగసురేష్
H.T. No. 71222
1st Rank

టి. మధుబాబు
H.T. No. 58577
6th Rank

ఈ ర్యాంకులు సాధించిన మా విద్యార్థులకు హార్దికాభివందనములు.

1st ర్యాంకు సాధించిన చిరంజీవి రామనాగసురేష్ 1990-92 లో నారాయణ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థి

1993 ఇంజనీరింగ్ మరియు మెడికల్ ఎంట్రన్స్ 'లాంగ్ టర్మ్ బ్యాచ్' కోచింగ్ క్లాసులు ప్రారంభం

1st బ్యాచ్ 6.9.92 | **2nd బ్యాచ్ 5.11.92**

విద్యార్థినీ విద్యార్థులకు వేరు వేరు హాస్టలు వసతి కలదు. సీటు కావలసిన వారు రూ. 1000/- లు MO/DD లేదా స్వయంగా కాని చెల్లించి సీటు రిజర్వు చేసుకొనవచ్చును.

మెడికల్ & ఇంజనీరింగ్ ఎంట్రన్స్ ఇంటెన్సివ్ కోచింగ్ కలదు.

వివరములకు స్వయంగా సంప్రదించండి – కరస్పాండెంట్

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET printing at Nayagara Bo[illegible] Nellor